ఈ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడవచ్చు. కాని ఓటింగ్‌కు ముందు, తెలంగాణాకు చెందిన శ్రీ చొక్కారావు ప్రభృతులు, ఆంధ్రకు చెందిన కొందరూ నాయకత్వంలో వెంటనే మార్పు రావాలని గట్టిగా వాదించిన విషయం మరచి పోరాదు.

ఈ తీర్మానాన్ని ఆమోదించిన కాంగ్రెసు శాసనసభపార్టీ, ఈ సభకు అధ్వర్యం వహించిన కేంద్ర నాయకులు కామరాజ్, నిజలింగప్పలు, ఈ నాటకంలో ముఖ్య పాత్రధారి బ్రహ్మానందరెడ్డి వీరందరూ సమస్య తీవ్రతను గుర్తించడంలో ఘోరంగా విఫలమైనారు. ఈ మాట ఒకటికి పదిసార్లు చెప్పవలసివుంది.

ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు ఒకప్పుడు రాయలసీమ కాంగ్రెసు వాదులు వ్యతిరేకించిన రోజులున్నాయి. వారి అనుమానాలు తొలగించేందుకు, ఆనాటి నాయకులు శ్రీబాగ్ ఒడంబడికను కుదుర్చుకున్నారు.

1956 లో 'విశాలాంధ్ర' అవతరణ సమయంలోనూ ఒక ఒప్పందం కుదిరింది.

ఈ రెండు ఒప్పందాలను కుదుర్చుకున్నది. అటూ, ఇటూ కూడా కాంగ్రెసు నాయకులే.

ఆ ఒప్పందాలను ఖచ్చితంగా పాటించివుంటే, నేటి దుస్థితి ఏర్పడేదే కాదు. రాష్ట్ర సమైక్యత నిలుస్తుందా లేదా అనే భయాందోళనలు కలిగివుండేవే కావు.

బీటలువారుతున్న రాష్ట్ర సమైక్యతను పరిరక్షించాలంటే ఈనాడు ఆంధ్ర ప్రాంతీయ నాయకులు ఎంతో దూరదృష్టిని ప్రదర్శించవలసివుంది. పరిస్థితికి తగినట్లు రక్షణల హామీలు కేవలం మాటల్లో కాదు, రాజ్యాంగపరంగా ఇవ్వాలి. రాజకీయ సర్దుబాట్లు చేసుకోవాలి. ఆ విషయంలో సర్కారుప్రాంత కాంగ్రెసు నాయకులు విఫలం చెందారు.

పదిరోజుల క్రితం తన రాజీనామాను ముఖ్యమంత్రి పార్లమెంటరీ బోర్డుకు ఎందుకు ఇచ్చారు? ఇప్పుడు శాసనసభ పార్టీచే విశ్వాస ప్రకటన పొందడం ఎందుకు? ఈ చర్యలో, రాష్ట్ర సమైక్యతకు తోడ్పడాలనే చిత్తశుద్ధి ఎక్కడా లేదు. కేవలం పదవికి అంటిపెట్టుకోవాలనే తాపత్రయం మాత్రమే కనిపిస్తుంది. వ్యక్తిగాకూడా ముఖ్యమంత్రి ప్రతిష్ఠ, ఈ కపట నాటకంతో పూర్తిగా పడిపోయింది.

ముఖ్య మంత్రి ఆంధ్ర ప్రాంతం వాడైతే, ఉపముఖ్యమంత్రి పదవి తెలంగాణా వ్యక్తికి ఉండాలని, తెలంగాణా వ్యక్తి ముఖ్య మంత్రి ఐతే, ఉపముఖ్యమంత్రి పదవి ఆంధ్రకు ఉండాలని–1956 ఒప్పందంలో ఉంది. ఇంతవరకూ ఆ సూత్రం అమలు జరగలేదు. అడిగి అడక్కముందే ఆ సూత్రాన్ని అమలు జరపవలసిన బాధ్యత కాంగ్రెసు నాయకులపై ఉంది. ఇప్పుడు, తెలంగాణాకు చెందిన కాంగ్రెసు నాయకులు, చొక్కారావు. వి. బి. రాజు తదితరులు, రాష్ట్ర సమైక్యతను వాంఛిస్తున్నవారు నోరుతెరచి స్పష్టంగా ఆకోర్కెను వ్యక్తంచేసినా ఆంధ్ర నాయకులు పట్టించుకోటంలేదు.

ప్రత్యేక తెలంగాణా మినహా, తెలంగాణా ప్రజల న్యాయమైన కోర్కెలన్నీ పరిశీలిస్తామని, పరిష్కరిస్తామని కాంగ్రెసు అధ్యక్షులు నిజలింగప్ప అంటున్నారు. కాని ఇంతవరకు తీసుకున్న చర్య ఒక్కటీలేదు.

ప్రత్యేక తెలంగాణాకు ఒక్క వీసమెత్తు తగ్గినా అమోదించేదిలేదనే విచ్ఛిన్న శక్తులు రోజు రోజుకు బలపడుతున్నాయి. ఆలస్యమైనకొద్దీ సమైక్యతనుకోరే శక్తులు బలహీనపడుతున్నాయి, సమైక్యతా శక్తులన్నింటినీ కూడగట్టి ఐక్యత సాధించవలసిన చారిత్రక కర్తవ్యం నేడు ఆంధ్రలోని అన్ని రాజకీయ పార్టీలపైనా ఉన్నది. పరిపాలనా బాధ్యతగల కాంగ్రెసు పార్టీపై మరీ హెచ్చుగా ఉంది.

అ బాధ్యతా నిర్వహణలో కాంగ్రెసు నాయకత్వం మరో సారి పూర్తిగా విఫలమైంది.

మధ్య ప్రాచ్యంలో సోవియట్ పాత్ర; సామ్రాజ్యవాదుల కట్టు కథలు

సామ్రాజ్యవాద దేశాల్లోనూ భారత దేశంలో కూడా పెట్టుబడిదారీ పత్రికలు అరబ్బీదేశాలను నైలునదీ నీళ్ళల్లో వదిలి వేయాలని సోవియట్ యూనియన్ ప్రయత్నిస్తూన్న దని ప్రపంచాన్ని నమ్మించడానికి తెంపులేని ప్రచారం సాగుతున్నవి.

సోవియట్ విదేశాంగమంత్రి కైరో వెళ్ళి అధ్యక్షులు నాజరుతోనూ విదేశాంగ మంత్రి రియాద్‌తోనూ, మిగిలిన ఐక్య అరబ్ రిపబ్లిక్ నాయకులతోనూ దీర్ఘంగా సంభాషణలు సాగించిందందుకే నంటున్నారు.

శ్రీ జియా వుల్ హక్

నిజమే, సోవియట్ యూనియను మధ్య ప్రాచ్య సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని అన్వేషించే నిమిత్తం - అమెరికా, బ్రిటన్, ఫ్రాంసులతో న్యూయార్కులోనూ వాషింగ్టన్‌లోనూ సంప్రదించిన మాట నిజమే. అయితే ఈ సమస్యకే పరిష్కారం రూపొందినప్పటికీ అది 22 నవంబరు 1967 నాటి భద్రతామండలియొక్క తీర్మానం నిర్దేశించిన పరిమితుల్లోనే ఉండాలి, అనే అంశం సోవియట్ యూనియన్ వేపు నుంచి స్పష్టం చేయబడ్డది. ఆ తీర్మానం ఇస్రాయిలు చేసిన దురాక్రమణ రద్దుకావాలి. లేక ఆక్రమిత ప్రాంతాలను అది ఖాళీ చెయ్యాలి. అని నిర్దేశించింది. ఇస్రాయిలు దాన్ని ఖాతరుచేయక ఉల్లంఘించింది. అదీగాక నాలుగు అగ్రరాజ్యాల సంప్రదింపులు సఫలం కాలేదు. కనీసమొక సంయుక్త ప్రకటన కూడా సాధ్యపడలేదని అందరికీ తెలుసు.

అయినా ఈ పాటికే ఒకరహస్య అంగీకారానికి రావడంజరిగిందని - ముఖ్యంగా అమెరికా, రష్యాల మధ్య జరిగిందనీ ఈ రహస్యాంగీకారాన్ని అమలు పరచే ఉద్దేశంతోనే గ్రోమికో కెయిరోలో మెదలు పంచే కార్యక్రమానికి పూనుకున్నాడని దుష్ప్రచారం చేస్తున్నారు.

సోవియట్ రష్యాపై దుష్ప్రచారం

ఈదుష్ప్రచారాన్నిగురించిఒక్కవిషయం అందరూ అర్థంచేసుకోవాలి. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లో రష్యా - అమెరికాల మధ్య రహస్య సంభాషణలూ, రహస్య అంగీకారాలూ అణు విచ్ఛిత్తి నిషేధం గురించి అన్ని సమస్యలమీద ముందుగానే కుదుర్చుకుంటున్నారనే ప్రచారం సామ్రాజ్యవాదుల మనస్తత్వ యుద్ధంలో ఒక ఆయుధంగా వాడుతున్నారు. ఈ ప్రచారంవల్ల సోవియట్ యూనియన్‌కూ నూతనంగా స్వతంత్రం పొందిన దేశాలకూ మధ్య గత పది పదిహేను సంవత్సరాలుగా పరస్పర సహాయమూ సహకారమూ పెంపొంది - యేర్పడిన దృఢసంబంధాలను విచ్ఛిన్నం చేయవచ్చు ననుకుంటున్నారు. ఈ విషయంలో చైనా ప్రచారం సామ్రాజ్యవాదుల ప్రచారం కన్నా మించిపోయింది.

మరోక విశేషం అరబ్ రాజ్యాల్లో లౌకిక భావాలూ సోషలిస్టు భావాలూ పెరగడంవలన తమ పలుకుబడి సన్నగిల్లి పోతూన్నదన్న కారణంతో మత సంస్థలూ అలాంటి స్వభావంగల సంస్థలూ ఇలాంటి సోవియట్ వ్యతిరేక ప్రచారం ఎక్కువగా చేస్తున్నాయి.

అరబ్ ప్రపంచంలో సోవియట్ వ్యతిరేక ప్రచారం చెయ్యాలంటే నిరాశోపహతులై మతిచెడినవాళ్ళే చెయ్యాలి. కాని ప్రస్తుతాంశంలో అలాంటి ప్రచారానికి తగిన పరిస్థితులు లేనేలేవు. ఈ అరబ్ ఇస్రాయిల్ సమస్యా పరిష్కార సందర్భంలో సంబంధమున్న పక్షాలవాళ్ళు తమ తమ దృక్పథాలను నిర్దిష్టంగా తెలుసుకున్నారు. ఇవి యన్నీ అధికారికమైన ప్రకటనలలోనూ, పత్రాలలోను పొందుపరిచే ఉన్నవి ఈ అధికార పత్రాలలో యే విధమైన సందిగ్ధతగానీ, అపార్థం చేసుకోడానికి అవకాశంగానీ లేదు.

ఉదాహరణకు: జూన్ 13 వ తేదీన ఆండ్రో గ్రోమికో కెయిరో సందర్శనానంతరం వచ్చిన సంయుక్త ప్రకటనలో జటిలమైన మధ్యప్రాచ్య సమస్యకు సోవియట్ యూనియన్ కోరే పరిష్కారమెటువంటిదో స్పష్టంగా నిర్వచించబడ్డది

"ఇరుపక్షాలూ మధ్యప్రాచ్యంలో ఇటీవల రూపొందుతోన్న పరిస్థితినీ, ఆ ప్రాంతంలో శాంతియుతమైన పరిష్కారం కొరకు జరిగే అంతర్జాతీయ కృషినీ పరిశీలించాయి."

"మధ్యప్రాచ్యంలో శాంతియుత పరిష్కారం సాధింపబడాలంటే 22 నవంబరు 1967 నాటి భద్రతా మండలితీర్మానం అన్నివిధాలాను నిర్దేశాలను పాటించబడాలి. ఇజ్రాయిలు 5 జూన్ 1967 వ తేదీ దండయాత్ర ఫలితంగా దురాక్రమణచేసిన అరబ్ భూభాగాలన్నిటినుండీ సంపూర్ణంగా తనసేనలను ఉపసంహరించుకోవాలి,"

అరబ్బులకు అండదండలు

గ్రామికో కైరోను సందర్శించిన రోజునే మాస్కోలో జరుగుతూన్న ప్రపంచ కమ్యూనిస్టు, కార్మికపార్టీల చారిత్రాత్మకమైన మహాసభ అరబ్ ప్రజలకూ, వారి న్యాయమైన పోరాటాలకూ అండదండను ప్రకటించింది. ఆ ప్రకటన ఇజ్రాయిలు జరుపుతూన్న దురాక్రమణ అరబ్ ప్రజలయొక్క జాతీయ హక్కులనూ, పాలస్తీనులోని అరబ్ ప్రజల చట్టసమ్మతమైన హక్కులనూ ఐక్యరాజ్యసమితియొక్క చార్టరునూ సంపూర్ణంగా ఉల్లంఘించడమేననినిర్ధారించింది.

ఆ ప్రకటనలో ఇంకా ఇలాఉంది "దురాక్రమణకు వ్యతిరేకంగా అరబ్ ప్రజలు సాగిస్తున్న న్యాయసమ్మతమైన పోరాటానికి సోషలిస్టుదేశాలు ముఖ్యంగా సోవియట్ యూనియన్ శక్తివంతమైన అండదండలిస్తున్నవి.

ఈప్రాంతంలో శాంతిస్థాపనజరగాలంటేఇజ్రాయిలు సైన్యాలు ఆక్రమించుకొనియున్న అరబ్బు భూభాగలన్నిటినుండీ ఉపసంహరించబడితేనే 1967 నవంబరు 22 వ తేదీ గల భద్రతామండలి తీర్మానం సంపూర్ణంగా అమలు జరిపితేనే, సాధ్య మవుతుంది."

సోవియట్ విదేశాంగ మంత్రి కెయిరో సందర్శన ముగించుకుని తిరిగి వచ్చేనాటికి ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభ జరుగుతూనే ఉంది. జూన్ 17 వ తేదీనాటికి మహాసభకు వచ్చిన అత్యధిక సంఖ్యాక ప్రతినిధులు మహాసభ యొక్క ప్రధాన ప్రకటన పత్రంమీద సంతకాలు చేశారు. ఆ ప్రకటనలో ఇజ్రాయిలు దండయాత్రా ఫలితంగా ఆక్రమించిన అరబ్ భూభాగాలన్నిటినీ ఖాళీచేసి భద్రతా మండలి తీర్మానాన్ని సంపూర్ణంగా అమలుజరపడ మొక్కటే మధ్య ప్రాచ్య సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని సాధ్యపరుస్తుంది అని పునరుద్ఘాటించబడ్డది.

లక్ష్యం విచ్ఛిత్తియే

ఇలా అధికారయుతులైన వారినుంచి నిర్ద్వంద్వమైన స్పష్టమైన ఖండితమైన ప్రకటనలు ఉన్నతోన్నతమైన వేదికలనుంచి వెలువడుతున్నప్పుడు పాశ్చాత్య సామ్రాజ్యవాద పత్రికలు, భారతీయ పెట్టుబడిదారీ పత్రికలు చైనా ప్రచార యంత్రమూ కుటిలమైన అబద్ధ ప్రచారాలు సాగించడానికి అస్కారమేమీలేదు. అరబ్ దేశంయొక్క సార్వభౌమాధికారాన్ని, సమగ్రతనూ పణంగాపెట్టే పరిష్కారాన్ని గురించి సోవియట్ యూనియనూ అమెరికా రహస్యమైన అంగీకారానికొచ్చాయి-అనడం బుద్ధిపూర్వకంగా చేసే తప్పుడు ప్రచారమే.

అయినా, యీ దుష్ప్రచారం సాగుతూనేవుంది. వీళ్ళకు వాస్తవాలతో నిమిత్తంలేదు. వాళ్ళకు కావలసింది సామ్రాజ్యవాద వ్యతిరేక శిబిరంయొక్క విచ్ఛిత్తి.

కాని యీ దుష్ప్రచారం అరబ్ ప్రజలను వంచించజాలదు. సోవియట్ యూనియన్‌నూ, సోషలిస్టుదేశాలూ మిగిలిన అభ్యుదయకాముక ఉద్యమ సర్వస్వమూ అందిస్తున్న అండదండలకు వాళ్ళుఅత్యంత ప్రాముఖ్యత నిస్తున్నారు. ఎందువల్లనంటే వారికి లభిస్తున్న యీ అండదండలు ప్రాథమిక ప్రయోజనాలు కొన్ని అందరికీ సమానమైనవిగా ఉండటంవల్లనూ సర్వజనాంగీకారమైన విధానమైన సూత్రాలమీద ఆధారపడి వుండటంవల్లనూ లభిస్తున్నవి.

"అరబ్ విముక్తి ఉద్యమం ప్రపంచ సామ్రాజ్యవాద వ్యతిరేకపోరాటంలో ప్రముఖపాత్రవహిస్తూన్నది. మధ్యప్రాచ్యంలోనూ, ఆఫ్రికాలోనూ సాగుతున్న సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాన్నంతటినీ ప్రభావితం చేస్తున్నది.

సామ్రాజ్యవాదానికీ, ఇజ్రాయిల్ దురాక్రమణకూ వ్యతిరేకంగా అరబ్ ప్రజల పోరాటం సామ్రాజ్యవాదానికీ, సోషలిజానికీ, స్వతంత్రానికీ మధ్య ప్రపంచ విస్తృతంగా సాగే పోరాటంలో భాగం.

ఎంత అబద్ధప్రచారమూ, దుష్ప్రచారమూ సాగించినా, అరబ్ ప్రజల స్వాతంత్ర్య పోరాటానికీ, వారికి సోవియట్ యూనియనూ, సోషలిస్టుదేశాలూ ప్రపంచ ప్రజలూ అందించే సహాయ సహకారాలు మొక్కవోనివిగా సాగుతూంటాయి.

ఈలప్రోలు గ్రామాధికారులచే తుపాను బాధితుల నిధి స్వాహా

ఈలప్రోలు, జూలై 7

కృష్ణాజిల్లా ఈలప్రోలు గ్రామంలో తుపానుబాధితులకు చెందవలసిన సహాయం సక్రమంగా ముట్టలేదు.

ఈ గ్రామంలో తుపాను బాధితులకు గత నెల 21, 22 తేదీలలో పంచారు. బాధితునికి వాస్తవంగా ముట్టవలసిన మొత్తం నుండి నూటికి పదిరూపాయలు మినహాయించుకొని దౌర్జన్యంగా సంతకాలు చేయించుకున్నారు. ఈ తతంగమంతా కొండపల్లిఫర్కా రెవిన్యూ ఇన్‌స్పెక్టరు, గ్రామ కరణం, మునసబు, పంచాయితీ అధ్యక్షులు నడిపారు.

ఈ విషయాన్ని సబ్ కలెక్టరుకు, తహశీల్దారుకు తెలియపరచటం జరిగింది. గతనెల 29 వ తేదీన తహశీల్దారు స్వయంగా విచారణకువచ్చి మినహాయించిన డబ్బు యిస్తామని చెప్పారు. ఆ తరువాత మున్సబు కార్యాలయంలో రహస్యంగా సమావేశమై కిమ్మనకుండా వెళ్ళిపోయారు.

ఇంకా పోరంబోకులో ఇండ్లు వున్నట్లు తమ రికార్డులలో సృష్టించి వేరువేరు పేర్ల మీద డబ్బులు పంచినట్లు నమోదు చేసి కొంత ప్రభుత్వ ధనాన్ని అపహరించారు.

ఈ విషయాన్ని జిల్లా కలెక్టరు పరిశీలించి నేరస్థులైన గ్రామాధికారులను శిక్షించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పశ్చిమ బెంగాల్లో ఘెరావోలు

బొంబాయి, జూలై 6

కార్మికులపట్ల పారిశ్రామిక వేత్తలు తమ వైఖరిని మార్చుకొని సక్రమంగా ప్రవర్తించే వరకు పశ్చిమబెంగాల్లో ఘెరావోలు, కార్మిక అస్థిరత కొనసాగగలవని రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ పార్లమెంటు సభ్యుడు శ్రీ త్రిదిబ్ కుమార్ చౌదరి పత్రికా విలేకరులకు తెలియజేశారు.

పారిశ్రామికవేత్తలు కార్మికులపట్ల సక్రమ వైఖరిని ప్రవర్తించకపోయినటయితే భవిష్యత్తులో పారిశ్రామికరంగంలో తీవ్ర పరిణామాలు ఏర్పడగలవన్నారు. ఘెరావోలవల్ల పారిశ్రామిక వుత్పత్తులకు అంతరాయం కలుగలేదన్నారు.

ఇంజనీరింగ్ పరిశ్రమలలో ఏర్పడిన ఆర్థిక మాంద్యంవల్ల గత సంవత్సరం పారిశ్రామిక వుత్పత్తి 20 శాతం పడిపోయిందన్నారు. ఘెరావోలవల్ల పారిశ్రామిక వుత్పత్తి ఒక శాతం మాత్రమే పడిపోయిందన్నారు.

తుపాను సాయంలో కూడా అవినీతా?

వేటపాలెం, జూలై 7

మామూలు సమయంకన్నా తుపాను బీభత్స సమయంలోకూడా ప్రభుత్వయంత్రాంగం కొంచెం మెరుగ్గా తమ బాధ్యతలను నిర్వహిస్తారని ఆశించబడుతుంది కాని దాం. ఆచరణలో అది వట్టి భ్రమగా మారిపోయింది. నిజం చెప్పాలంటే మామూలు దినాలకన్నా నాల్గు లేదా 5 రెట్లు అవినీతి పెరిగిపోయిందన్న అతిశయోక్తిలేదు, అబద్ధాలు చెప్పడం, తప్పుడు రాతలు రాయడం వారి కిష్ట మొచ్చినట్లు చేయడం ఇటీవల హెచ్చుగా వుంది. తుపాను పోయి 60 రోజులైనా ప్రజలకుఆర్థికసాయం అందలేదు. అధికారుల అంతగొండితనానికి వత్తాసు పలికే పెద్దమనుషులకు ప్రాణం పోస్తున్నారు.

ముఖ్యంగా ప్రతి పక్షాల బాధితులను యిబ్బందులు పెట్టాలనీ చూస్తున్నారు, ఇండ్లు కప్పులు లేక, గోడలు కూలిపోయి ప్రజలు నిరాశ్రయులై వున్నారు. ఆర్థిక సాయం వస్తే కప్పులు వేసుకుందామని ఎదురు చూస్తున్నారు. డబ్బులిస్తామని తిప్పే అధికారుల చర్యల వల్ల బాధితులు కూలినాలి కూడా మానుకోవలసి వస్తున్నది. ఆపద సమయంలో ఆదుకునేదిపోయి తుపాను బాధితుల ఆశలు నిరాశలు చేసే చర్యలు ప్రజలు అసహ్యించుకుంటున్నారు. అని ఆంధ్ర కోస్తా పల్లపు ప్రాంత కార్యదర్శి శ్రీ వల్లపోలు సాంబయ్య ప్రకటిస్తున్నారు.

ధనుర్వాతంతో నిండు ప్రాణం బలి

ఖమ్మం ఆస్పత్రిలో మందులులేవన్న కారణంగా

ఖమ్మం, జూలై 4

ఖమ్మం తాలూకా అమ్మపేట గ్రామానికి చెందిన శ్రీ ఎలగొండ అనే హరిజనునికి అకస్మాత్తుగా ధనుర్వాతం వచ్చి గత నెల 23 వ తేదీనాడు ఆ గ్రామానికి 7 మైళ్ళ దూరంలోవున్న నేల కొండపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొనిరాగా అచ్చట యీ వ్యాధికి మందులేదని చెప్పగా అతన్నిఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి ఎలాగో పగలు 12 గంటలకు చేర్చారు.

చావుబ్రతుకుల మధ్యవున్న అతన్ని ఒక చీకటి కొట్టులో పడేసి ఆనాడు రోగివైపు ఎవ్వరూ చూడలేదు. అతని వెంటవున్నవారు ఆస్పత్రిలో వున్న ఎవ్వరినీ వేడుకున్నా లాభం లేకపోయింది.

తెల్లవారి ఆ గ్రామానికి సమీపంలోవున్న కమలాపురం గ్రామపంచాయితీ సర్‌పంచ్ శ్రీ వనం నర్సింగరావు యీ హరిజనుని దీనావస్థచూచి జాలిపడి ఆస్పత్రి సూపర్నెంటు వద్దకువెళ్ళి పరిస్థితినంతా చెప్పి యీ పేద వాడికి తగిన ఇంజక్షన్లు ఇచ్చి ప్రాణాలు కాపాడమని కోరాడు.

కాని సూపర్నెంటు తనకేమీ పట్టనట్లుగా తనకు యీ విషయంలో ఏమీ బాధ్యతలేదని దానికి సంబంధించిన డాక్టరుతో చెప్పుకోమని పంపించాడు. తరువాత డాక్టరు వద్దకు వెళ్ళి చెప్పగా తనకు తీరిక లేదని అయినా ధనుర్వాతానికి తగిన ఇంజక్షన్లు ఆస్పత్రిలో లేవని, వాటిని మీరే కొనితెచ్చుకుంటే వైద్యం చేస్తామని డాక్టర్ బాధ్యతారహితంగా సమాధాన మిచ్చాడు.

కనీసం రోగినైనా చూడమని ప్రాధేయపడినప్పటికీ చెవిన పెట్టకుండా నిరాకరించిన ఫలితంగా చివరకు మధ్యాహ్నం ఆ హరిజనుడు ప్రాణాలు వదిలాడు.

ఇలాంటి జబ్బులు వచ్చిన పేదవారంతా దానికి తగినంత మందులు భరించలేక ప్రాణాలు కోల్పోవడమే అవుతున్నది. యీ ఆస్పత్రిలో ఇలాంటిమందులన్నీ మటుమాయమవుతున్నట్లుగా చెప్పుకుంటున్నారు.

ఆస్పత్రికి సర్వాధికారిగా వున్న సూపర్నెంటు నిర్లక్ష్యంవల్ల అనేక నిండు ప్రాణాలు బలౌతున్నవార్తలు ఇదివరకెన్నో వచ్చాయి.

కాని వాటన్నిటినీ ప్రభుత్వం పెడచెవిని పెట్టడం వలన ఇచ్చట రోగులకు ముఖ్యంగ పేదవారికి ఏ మాత్రం ఆస్కారం లేకుండా పోతున్నది.

'పోలీసు కాల్పులు' కందిమల్లయ్యపల్లెలో విచారణ జరపాలి

వి. విజయరామరాజు డిమాండ్

విజయవాడ

శాసనమండలి సభ్యుడు శ్రీ వి. రామరాజు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"కడపజిల్లా కందిమల్లయ్య పల్లెలో పోలీసులు ఇటీవల సాగించిన అత్యాచార కాల్పులపై - న్యాయవిచారణ జరిపించాలని ప్రజల కోర్కెను చివరకు ప్రభుత్వం అంగీకరించింది. కాని ఈ విచారణ కడపలోనే జరగాలని ప్రభుత్వం చెప్పడం సమంజసం లేదు. పోలీసు కాల్పులలో 10 మందిపోలీసులు గాయపడినారన్న ప్రభుత్వ ప్రకటనకు ప్రజలు స్వయంగా చూచిన వాస్తవ పరిస్థితికి చాలావ్యత్యాసముంది. అంతకుముందు వందమందికిపైగా గాయపడినట్లు తెలుస్తున్నది. ఈ వాస్తవ పరిస్థితులను ప్రజలుస్వయంగావచ్చి సాక్ష్యంచెప్పే వారికిసమీపంగాగల కందిమల్లయ్య పల్లెలో న్యాయవిచారణ జరిపించాలని విచారణ ఒకనెల పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

సభలు - సమావేశాలు

ఒంగోలు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల విస్తృత సమావేశం ఈ నెల 8వ తేదీన ఉదయం 10 గంటలకు ఒంగోలులో కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులో జరుగుతుంది.

* * *

అద్దంకి సబ్ తాలూకా వ్యవసాయకార్మిక సంఘ కార్యకర్తల విస్తృత సమావేశం అద్దంకిలో ఈ నెల 10 వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగుతుంది.

రామదాసుమోటారుకంపెనీచే బస్‌రూట్ల బినామీమార్పులు

కార్మికులను తొలగించే దురుద్దేశంతో

కాకినాడ, జూలై 7

కాకినాడలోని శ్రీ రామదాసు మోటారు ట్రాన్స్‌పోర్టు ప్రైవేటు కంపెనీ డైరెక్టర్లు భాస్కర్, అరుణ పేర్లతో బినామీ కంపెనీలు సృష్టించి ఇటు ప్రభుత్వానికి కట్టవలసిన పన్నులనుండి, అటు కార్మికులకు ఇవ్వవలసిన ఉద్యోగ భద్రతనుండి బయటపడేందుకు పాచికలు వేస్తున్నట్లు తెలుస్తున్నది.

భాస్కర్‌బస్ సర్వీసు పేర బినామీ మార్పుచేస్తున్న పదిబస్సులమీద పనిజేస్తున్న కార్మికులను యథాతథంగా వుంచాలని, రిట్రెంచిమెంటు నష్టపరిహారం అవసరంలేదని, ఇంతవరకు కార్మికులకు ఇస్తున్న సౌకర్యాలు ఇస్తామని అగ్రిమెంటు రాసి యివ్వాలని కార్మికులు కోరుతున్నారు.

ఇందుకు కంపెనీవారు అంగీకరించనందువల్ల కార్మికులు ఈనెల రెండవ తేదీ నుండి సమ్మె చేస్తున్నారు. ఇతర కంపెనీల కార్మికులు కూడా వీరి న్యాయమైన కోర్కెలను బలపరుస్తూ సమ్మెలో చేరినట్లు తెలుస్తున్నది. ఫలితంగా అన్ని రూట్లలో బస్సులు ఆగిపోయాయి.

వీరిపట్ల సంఘీభావాన్ని వ్యక్తంచేస్తూ పట్టణంలోని ఇతర కార్మిక సంఘాలు సానుభూతి సహకారాలు తెలియ చేశాయి. 3 వేల మంది రిక్షా కార్మికులు సానుభూతి సమ్మెకు సన్నాహాలు చేస్తున్నారు.

కార్మికుల న్యాయమైన కోర్కెలను ఆమోదించకుండా, సమ్మెవల్ల బస్సులు ఆగిపోయాయని, తమ తప్పేమీలేదని మేనేజిమెంటు ప్రకటనలు చేస్తున్నది. తమకు కలిగిన ఇబ్బందులకు కార్మికులే కారణమని ప్రకటనలుచేస్తూ ప్రయాణీకుల సానుభూతిని పొందేందుకు కంపెనీ ప్రయత్నిస్తున్నది.

కంపెనీ చరిత్ర

ఈ కంపెనీ మొదట ఒకటి రెండు రూటు బస్సులతో ప్రారంభమైంది. కార్మికుల, సాంకేతిక సిబ్బంది శ్రమశక్తిని కూడగట్టి కొని యిప్పుడు 30 రూట్లలో బస్సులు నడుపుతూ, కోట్లకొలది రూపాయలను ఆర్జించింది. ఇటువంటి సంస్థలో కార్మికునికి ఏ కొద్దిపాటి సౌకర్యాలు జరుగుతున్నప్పటికి సహనంతో వున్న కార్మికుల పనికే భద్రత లేకుండా పోతున్నది.

సిటీ బస్సులను అమ్మినట్లు అమ్మి అమాయక కార్మికులను పనినుండి పంపిస్తున్నది. రూట్లలోని బస్సులను బినామీ కంపెనీ పేర మార్చుతూ అనేక సంవత్సరాల సర్వీసుగల వారిని పనినుండి తొలగించే ఎత్తుగడ వేస్తున్నారు.

ఐ. ఎన్. టి. యు. సి, వల్లభరావు ముఠాకు శృంగ భంగం

చిట్టివలస, జూలై 4

చిట్టివలస జూట్‌మిల్లులో కార్మికుల కన్‌జ్యూమర్ కో ఆపరేటివ్ స్టోర్సు పాలక వర్గానికి గత నెల 29 న ఎన్నికలు జరిగాయి. గత నెల రోజులుగా ఐ. ఎన్. టి. యు. సి వల్లభరావుముఠా స్టోర్సు పాలక వర్గానికి పోటీ చేస్తామని, తమనే బలపర్చవలసిందిగా కార్మికులమధ్యప్రచారంచేస్తూవచ్చి ఎన్నికలు జరిగే కాలానికి ప్లేటు ఫిరాయించి ఎన్నికల రంగంనుండి పరారై వెళ్ళిపోయారు. చిట్టివలస లేబర్ యూనియన్ తరపున పోటీ చేసిన శ్రీయుతులు (1) గిడుతూరి యర్రయ్య (2) నరగన నర్సిమ్మారెడ్డి, (3) బోయ అప్పన్నరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. సూపర్వైజరీ కేడర్ నుండి యూనియన్ బలపర్చిన శ్రీ యుతులు గండి రామారావు, వి. సూర్యారావు కూడా ఎన్నుకోబడ్డారు.

ఉత్తర బెంగాల్ వరదల్లో మూడు గ్రామాల మునక

జల్పాయిగురి, జూలై 6

ఉత్తరబెంగాల్‌లో కురిసిన భారీవర్షాలకు టీస్టానదికి వచ్చిన వరదలలో సుమారు 2000 మంది ప్రజలు నివసిస్తున్న మూడు గ్రామాలు మునిగిపోయాయి. నది వరద ప్రమాదస్థాయిని దాటిపోయింది.

జపాన్‌చే ఇనుప ఖనిజం కొనుగోలు

మద్రాసు, జూలై 6

సరసమైన ధరలకు భారత ప్రభుత్వం అంగీకరిస్తే భారత ఇనుపఖనిజం కొనుగోలు ఎక్కువ భాగంలవని మద్రాసులోని జపాన్ కాన్సల్ జనరల్ మినోసుబియా పి. టి. ఐ తో చెప్పారు.

జపాన్‌కు ఇనుప ఖనిజం ఎగుమతి చేసే ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికాలతో భారత్ ఎగుమతులు పోల్చుకుంటే ఎగుమతి ధరలు ఆదేశాల ధరలతో సమంగావున్నాయి. అయితే ధరలు సరసంగా లేవని ఆయన చెప్పారు, సరుకు ఓడ ఎక్కింపు ధర తగ్గించుటద్వారా దిగుమతులకు మార్గం సుగమం చేయబడిన దని ఆయన అన్నారు.

విశాఖపట్టణం బయటి హార్బర్ అభివృద్ధికి సహాయం చేస్తామని జపాన్ ప్రధాని చెప్పారని ఆయన చెప్పారు.

జపాన్‌కు ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేసేందుకు వీలుగా ఒక దీర్ఘ కాలిక ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు భారత ఖనిజ లోహవ్యాపార కార్పొరేషన్ త్వరలో జపాన్ సందర్శించవచ్చునని ఆయన చెప్పారు.

జూలై 5 నుండి తెలంగాణా అడ్వకేట్లు కోర్టులకు హాజరుకారాదని నిశ్చయించినట్లు హైదరాబాద్ వార్త.

వియత్నాంలో అమెరికా కపట నాటకం

పారిస్, జూలై 6

దక్షిణ వియత్నాం నుండి 25 వేల మంది అమెరికన్ సైనికులను ఉపసంహరిస్తామన్న నిక్సన్ ప్రకటన అర్థరహితమైనదని పారిస్ శాంతి సంభాషణల్లో పాల్గొంటున్న హనోయ్ ప్రధాన ప్రతినిధి జువాన్ థుయ్ నిన్న ఇక్కడ చెప్పారు.

హనోయ్‌లో సంప్రతింపులు ముగించుకొని ఇక్కడకు వచ్చిన థుయ్ శాంతియుత ఒడంబడికకు అమెరికా గట్టి ప్రయత్నాలేమీ చేయలేదన్నారు.

ఉత్తర వియత్నాం దక్షిణ వియత్నాంలోకి ఇంకా చొచ్చుకు వెళుతూనే వున్నదనీ, బాంబుల వేతనే వున్నదన్న అమెరికన్ ఆరోపణను థుయ్ త్రోసిపేసి, వియత్కాంగ్ తాత్కాలిక విప్లవ ప్రభుత్వానికి యీ ప్రశ్నలను పంపి జవాబులు తెప్పించుకోమని చెప్పారు.

కాగజ్ నగర్ మున్సిపల్ కార్యదర్శి బర్తరఫ్‌కు డిమాండ్

వైస్ ఛైర్మన్‌తోసహా 12 మంది కౌన్సిలర్లచే

కాగజ్‌నగర్, జూలై 7

ఆదిలాబాద్‌జిల్లా కాగజ్‌నగర్ మునిసిపల్ కార్యదర్శియైన శ్రీ ఎ. రాంచందర్‌ను ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ చట్టం 1965 లోని సెక్షన్ 72 సబ్ సెక్షన్ (2) ప్రకారంగా సత్వరమే ఇచ్చట నుండి తొలగించి, అతను జరిపిన అక్రమ, అవినీతి పనులపై విచారించి శిక్షించాలని కాగజ్‌నగర్ మున్సిపల్ కౌన్సిల్‌లోని వైస్ ఛైర్మన్‌తో సహా 12 మంది కౌన్సిలర్లు ప్రభుత్వ సెక్రటరీ డి యం. ఎ. కు మరియు జిల్లా కలెక్టరును డిమాండ్ చేస్తూ, విజ్ఞప్తి పంపించారు.

వారు పంపించిన విజ్ఞప్తిలో ఇంకా ఇలా ఉంది:

కాగజ్‌నగర్ మున్సిపల్ కౌన్సిల్ కార్యదర్శిగా శ్రీ ఎ. రాంచందర్ 1967 వ సంవత్సరం నవంబరు ఆఖరినుండి ఇచ్చట నియమించబడినారు. కాగజ్‌నగర్ మున్సిపల్ సెక్రటరీగా నియమించబడినప్పటి నుండి అనేక రూపాలలో చట్టాలను ధిక్కరిస్తూ, మున్సిపల్ ఆదాయాన్ని, మున్సిపల్ ఆస్తిని, నష్టపరచుకుంటూ స్వార్థబుద్ధితో ప్రవర్తిస్తూ, కౌన్సిల్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారు.

రాజకీయాలలో తల దూర్చి కౌన్సిల్‌లోని చాలా మంది కౌన్సిలర్లపై దురుసుతనంగా ప్రవర్తిస్తూ, అట్టి కౌన్సిలర్లకు చెందిన వార్డులలో న్యాయంగా జరుగవలసిన కనీసపు పనులు, మరియు ప్రజారోగ్యానికి సంబంధించిన రోడ్లు, వీధులు, మురుగు కాల్వల పరిశుభ్రత, ఎన్నికలలో కావాలని కక్ష కట్టి వారుల కౌన్సిలర్లను ప్రజలనుండి దూరం చేయాలన్న దురుద్దేశ్యంలో కూడిన పక్షపాత వైఖరి నిర్వహిస్తున్నారు.

తనకు తనకు అనుకూలమైన కౌన్సిలర్ల ప్రోద్బలంతో ఇద్దరు కౌన్సిలర్లపై తప్పుడు రిపోర్టు పోలీసులకిచ్చి కౌన్సిలర్లను అరెస్టు చేయించి కేసులు పెట్టించేంతవరకు వెళ్ళారు. ఇతను జరిపిన అక్రమ అవినీతి, పక్షపాతవ్యతిరేకమైన పనులు ఎన్నో ఉన్నవి - కావున కాగజ్‌నగర్ మున్సిపల్ అభివృద్ధి దృష్ట్యాకాని, ప్రజారోగ్య క్షేమం దృష్ట్యాకాని ఈ సెక్రటరీని ఇంకెంతమాత్రం ఇచ్చట ఉంచటానికి తగదని నిర్ణయించి అతను జరిపిన అక్రమ, అవినీతి పనులపై విచారణ జరిపి శిక్షించాలి.

విజ్ఞప్తిపై సంతకాలు చేసినవారు వైస్ ఛైర్మన్ శ్రీ యం. సుబేదార్, కౌన్సిలర్లు శ్రీ ఎ.కే. [illegible], శ్రీమతి యం. సత్యావతి, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. తిరుపతిరావు, శ్రీ ఎ. మల్లయ్య, శ్రీ భగవాన్‌జీ, శ్రీ మహబూబ్‌ఖాన్, శ్రీ అబ్దుల్ హమీద్, సమందర్ అహ్మద్ శ్రీ ఎస్. అశన్న, శ్రీ గౌరుభాయి, శ్రీ సయ్యద్ యూసుఫ్ గల

బేతపూడి యూత్ సెనెట్ ప్రారంభోత్సవం

రేపల్లె, జూలై 7

రేపల్లె తాలూకా బేతపూడి గ్రామంలో యూత్‌సెనెట్ ప్రారంభోత్సవం జరిగింది. ప్రారంభోత్సవ సభకు పి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. టి. రాధాకృష్ణ మూర్తి ప్రారంభోత్సవం చేస్తూ యూత్‌సెనెట్ ఆశయాలను వివరించారు. సభలో జిల్లా మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కొరటాల సత్యనారాయణ, తాలూకా స్వతంత్రపార్టీ నాయకులు కావేపల్లి సాంబశివరావు, తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ షేక్ రామ కోటేశ్వరరావులు యువజనుల అభ్యుదయాన్నిగురించి వివరించారు.

కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు గుమ్మడి రాధాకృష్ణమూర్తి, పి. గోపాలరావు వై. శివప్రసాద్, కె. రవీంద్రనాథు ఎన్నికైనారు.

ప్లానుల మంజూరులో జిల్లా హెల్త్ ఆఫీసరు విపరీత జాప్యం

ఆళ్ళగడ్డ, జూలై 7

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డలో పరువదకాల లేక కొన్ని ఇబ్బందులు ఏర్పడటం జరిగింది. పట్టణ పంచాయితీ స్థలం నిర్ణయించి దాని ప్లానులు తయారు చేయించి కర్నూలు జిల్లా హెల్తు ఆఫీసరుకు గత జనవరి 10వ తేదీ పంపించింది. దాదాపు 6 మాసములు గడచినా ప్లానులు మంజూరు కాలేదు. జనవరి మాసం తరువాత ప్రైవేటు వ్యక్తులు చాలమంది ఇలాంటి ప్లానులు పంచాయితీద్వారా పంపుకోవటం, మంజూరుఅయి రావటం జరిగింది.

అధికారి చేస్తూన్న ఈ జాప్యంవల్ల పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

రాష్ట్రవిభజన తెలుగు జాతికే నష్టదాయకం

ఏలూరు బహిరంగసభలో శ్రీ చండ్ర రాజేశ్వరరావు ఉద్ఘాటన

ఏలూరు, జూలై 7

"తెలంగాణా విడిపోతే ఒక్క ఆంధ్ర ప్రాంతానికే కాదు. తెలంగాణాకు కూడా పూర్తి నష్టమౌతుంది. మొత్తం తెలుగు జాతి, తెలుగు సంస్కృతి, తెలుగు దేశమే నష్టపడుతుందనే విషయం ప్రజలు గ్రహించాలి" అని ఇచ్చట బహిరంగసభలో శ్రీ చండ్ర రాజేశ్వరరావు పేర్కొన్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు తమ పర్యటనలో పట్టణ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన స్థానిక వై. యం. హెచ్. ఎ. హాలులో బహిరంగసభ ఏర్పాటు చేయబడింది.

సభకు రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ సంకు అప్పారావు అధ్యక్షత వహించారు. సభలో శ్రీ రాజేశ్వరరావుకు స్వాగతం చెబుతూ పలు ప్రజాసంఘాల తరఫున పూలమాలలువేసి గౌరవించారు.

శ్రీ రాజేశ్వరరావు తమ ఉపన్యాసాన్ని ప్రారంభించుచూ ఇలా అన్నారు:

దేశంలో ఏ మూలకు వెళ్ళినా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏంచేస్తారని ఆతురతతో ప్రశ్నించుతున్నారు. ఈ విధంగా ఆతృతతో ఎందుకని ప్రశ్నించుతున్నారో తెలుసుకుందాం.

మనం దేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాలను ఏర్పరచడానికి అగ్రగాములుగా నిలచాం. మన ఆంధ్రరాష్ట్రమే యావత్ భారతదేశాన్ని భాషాప్రయుక్త రాష్ట్రాలుగా ఏర్పరచడానికి దారిచూపించి ప్రథమ స్థానం పొందింది.

అలాంటి మన ఆంధ్రరాష్ట్రం రెండు ముక్కల క్రిందనో, ఆ తరువాత మూడు ముక్కల క్రిందనో విడిపోవడం జరుగుతుందేమోనని ఆతృత ఇతర రాష్ట్రాల వారిని ఆందోళనపరుస్తున్నది. ఆ విధంగా ఆంధ్రరాష్ట్రమే జరిగితే ఇతర రాష్ట్రాలైన విదర్భ, మైసూరు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, చివరకు బీహారు రాష్ట్రాలు కూడా చిన్న చిన్న ముక్కల క్రింద మారిపోయే ప్రమాదం - అవకాశం లేకపోలేదు. అందుచేతనే యావత్ భారతదేశం మన ఆంధ్రరాష్ట్రంకేసి చూస్తున్నది. ఇలాంటి దుస్థితికి మనం ప్రధానంగా కారకులమౌతాము.

దేశం చిన్న చిన్న రాష్ట్రాలుగా విడిపోతే ఎంతో నష్టం వాటిల్లుతుంది. ఆ రాష్ట్రాల పెనుగడకే ప్రమాదం, అభివృద్ధి ఇంకా కుంటుపడుతుంది, ఇప్పటికే నదీజలాల వినియోగ విషయంలో రాష్ట్రాల మధ్య తగాదాలు ఏర్పడి అభివృద్ధి జరగడంలేదు ఈ తగాదాలు ఇంకా తీవ్రంగా మారడం జరుగుతుంది.

ఇంతక్రితమే కృష్ణా నదీజలాల విషయంలో మన రాష్ట్రానికి అన్యాయం తలపెట్టేందుకు కుట్ర జరిగింది.

చిన్న రాష్ట్రాలు ఏర్పడితే పరిపాలన సౌలభ్యం సరిగా వుండక పోగా, ఇక ప్రాజెక్టులు పరిశ్రమల విషయంలో తగాదాలు [illegible] మొత్తం దేశాభివృద్ధికే అంతరాయం [illegible]

కేంద్ర పార్టీ స్వతంత్ర పార్టీ [illegible] తెలంగాణా విడిపోవా[illegible]ంటుంది. స్వతంత్రపార్టీ ఒక్క విశాలాంధ్రకే ఈరోజు వ్యతిరేకంగాలేదు. మొదట ఆంధ్రరాష్ట్రం ఏర్పడటానికే వ్యతిరేకించింది. తెలంగాణా విడిపోయినా మిగతా [illegible]ధ్రప్రాంతాన్నే ఒకటిగా వుంచుతారా? [illegible] కేవలం కులతత్వాలు పెచ్చుపెరిగి [illegible]ల పెత్తనం విచ్చలవిడిగా [illegible]కే స్వతంత్ర పార్టీ వారు వాదాన్ని చేబట్టారు. కులతత్వాలను తత్వాలను రెచ్చగొడితే ఇక దేశం ఏమౌపోతుందో ఏమైపోతుందో మీరు [illegible]ంచండి. ఆంధ్రదేశాన్ని ఈ కులతత్వాలు నాశనం చేస్తున్నాయని మీరంతా [illegible]ంచండి అని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సమైక్యతను తాను కూడా [illegible]ంచుతున్నట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన చేస్తున్నారు. అయితే ఆయన ఆచరణలో జేస్తున్న దేమిటి? రాజీనామా ఇచ్చినట్లు ఇచ్చి పార్లమెంటరీబోర్డుకు మళ్ళీ తమ శిష్యుల ద్వారా వర్తమానాలు పంపుకొంటున్నారు.

శ్రీ రాజేశ్వరరావు ఆంధ్రప్రజలు ప్రశాంతంగా వున్నందుకు అభినందించుతూ ఇలా అన్నారు:

మన ఆంధ్రప్రదేశ్ సమైక్యతను ఓర్మి వహించాలి. సమగ్ర ఆంధ్రప్రదేశ్‌ను మనం రక్షించుకోవాలి. ప్రత్యేకించి విద్యార్థులను, యువకులను ప్రార్థించే దేమంటే ఉద్రేకాలకు లోనైపోయి, రాష్ట్ర ప్రయోజనాలను వమ్ము చేయవద్దని - ఓర్పుతో, విశ్వాసంతో విశాలాంధ్ర సమైక్యతను కాపాడుకోవాలని కోరుతున్నాను.

కమ్యూనిస్టుపార్టీ చేబట్టినకార్యక్రమానికి చేయూతనివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సభాధ్యక్షులు శ్రీ సంకు అప్పారావు మాట్లాడుతూ, 22 సంవత్సరాల కాంగ్రెసు పాలన తరువాత బొంబాయి, అస్సాం, తెలంగాణా లాంటి చోట్ల, దేశంలో ప్రతిచోట ప్రాంతీయ విభేదాలు, మత కలహాలు పెరిగిపోవడం జరిగింది. దీనికి బాధ్యత కాంగ్రెస్ దుష్పరిపాలన తప్ప మరేమీ గాదు అన్నారు.

అంతే గాకుండా దేశాన్ని వ్యావసాయకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేయలేకపోగా, నిరుద్యోగంతో, ఆహార కొరతతో దేశ ప్రజలను యమయాతనలకు కాంగ్రెసు ప్రభుత్వం గురి చేస్తున్నదని అన్నారు.

ఈ పరిస్థితినుండి ప్రజలు బయటపడాలంటే, కాంగ్రెసును గద్దెదించి దింపడమే తప్ప వేరే మార్గంలేదని ఆయన అన్నారు.

బహిరంగసభకు ముందు వై.ఎం.హెచ్.ఎ. హాలులో పార్టీ సభ్యుల, సానుభూతిపరుల సాధారణ సమావేశం జరిగింది. శ్రీ చండ్ర రాజేశ్వరరావు దేశపరిస్థితులను అంతర్జాతీయ పరిస్థితులను, కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాన్ని వివరించారు.

ంర సేను యానాం పంటకాల్వ దుస్థితి

అంబాజీపేట, జూలై 7

[illegible]గోదావరి జిల్లా అమలాపురం [illegible] యానాం పంటకాల్వ [illegible]రణంగా సుమారు వేయిఎకరాలలో [illegible] లేకుండా పోయింది

పంట కాల్వ అమలాపురం - పల్లపల్లి [illegible]నుండి వల్లపల్లివద్ద ప్రారంభమై [illegible] మైళ్ల పారుతూంది. పంటకాల్వ [illegible] లేయని కారణంగాను, [illegible]ట్లు సరిగా వేయని కారణంగాను. నీటి పారుదల సక్రమంగా లేకపోవడమేకాక, [illegible] ఏర్పాటుకూడా లేదు

పలుకుబడిగల రైతులు పంటకాల్వకు గండ్లుకొట్టడంకూడా కద్దు. కాల్వకు [illegible] తూములు ఏర్పాటుచేయా [illegible] తద్వారా వేయి యకరాల భూమిలోని [illegible]టలకు గ్యారంటీ కల్పించాలని రైతాంగం [illegible]న్నాన్ని కోరుతూంది. (వి. వి.)

వెళ్ళ [illegible]స్పెక్టర్ అరెస్టు

లంచం పుచ్చుకుంటుండగా

[illegible], జూలై 7

[illegible] జిల్లా [illegible] పోలీసు సబ్ ఇన్స్పెక్టరు [illegible] సాల్మన్ [illegible] అవినీతి నిరోధకశాఖవారు అరెస్టు [illegible]

ఖమ్మం సబ్ కలెక్టరును మధిరలో గతనెల 2 తేదీన తుపాను బాధితులు ఘెరావ్ చేసినప్పటి దృశ్యం

మధిరలో ఖమ్మం సబ్-కలెక్టర్ ఘెరావ్

—తుపాను బాధితులచే

ఖమ్మం, జూలై 7

మే నెలలో సంభవించిన తుపాన్‌కు గురైన ప్రజలకు ప్రభుత్వం కలిగించిన ఆర్థిక సహాయాన్ని పంపకం చేయడంలో అధికారులు అవలంభించిన లంచగొండి విధానం పక్షపాత వైఖరిని గురించి - సహకారం అందని వందలాది ప్రజలు గత నెల 29 వ తేదీన మధిర క్యాంపులోవున్న ఖమ్మం సబ్‌కలెక్టర్‌ను ఉదయం 9 గంటలనుండి రాత్రి 8 గంటల వరకు ఘెరావ్ చేశారు.

400 మంది పురుషులు బయట వుండగా 300 మంది స్త్రీలు చంటిబిడ్డలను చంకనబెట్టుకుని ముందుభాగానవచ్చి పాల్గొని తమకు జరిగిన యిబ్బందులను గూర్చి విన్నవించుకుని ఇక్కడ సహాయ కార్యక్రమాలలో జరిగిన అక్రమాలన్నిటినీ విచారించేదాక కదలకూడదని పట్టుబట్టారు. వారిలో మహాదేవపురం గ్రామం నుండి వచ్చిన వారు అధికంగా వున్నారు.

వాస్తవంగా నష్టం జరిగిన వారికి సహాయం అందించకుండా ఉద్యోగస్తుల లంచగొండి తనంవల్ల, కొంతమంది పలుకుబడి గలిగిన నాయకుల ప్రభావంవల్ల అనేక అవకతవకలు జరిగాయని ప్రజలు ఆయనకు చెప్పారు.

రాత్రి 8 గంటల సమయంలో జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి వెకంటపతి ఇంకా ఇతర పార్టీలకు చెందిన శ్రీ ఎన్. అప్పారావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, ఎర్రెల బాలస్వామి సమక్షంలో ప్రజలుచెప్పినవన్నీ తక్షణమే విచారణజరిపి, తుపాను బాధితులందరికీ వివక్షణా రహితంగా సహకారం అందించే ఏర్పాటు చేస్తానని సబ్‌కలెక్టర్ వాగ్దానంచేసిన ఫలితంగా నాయకుల విజ్ఞప్తిపై ప్రజలు ఘెరావోను విరమించారు.

చీరాల స్పిన్నింగ్ మిల్లు కుంభకోణం

జూలై 9 న జరిగే సర్వసభ్య సమావేశం పరిశీలించాలని అల్లక తాతాచార్యులు ప్రకటన

రామచంద్రపురం, జూలై 7

జూలై 9 వ తేదీన చీరాల కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు సర్వసభ్య సమావేశం విజయవాడలో జరుగుతుంది. ఈ సమావేశమునకు హాజరుకావలసిన వాటాదార్లుగా ప్రాథమిక చేనేతసహకారసంఘాల ప్రతినిధులు మహాజనసభలో చర్చించబోయే అంశములను పరిశీలించి మిల్లు భవిష్యత్తును రూపొందించవలసి యున్నది. అందుచేత చేనేత సహకార ప్రతినిధులు ఈ దిగువ ముఖ్యవిషయాలను గమనంలో ఉంచుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ అల్లక తాతాచార్యులు ప్రకటనలో ఇలా వివరించారు.

1967-68 సంవత్సరం తాలూకా వార్షిక పరిపాలనా నివేదికను మిల్లుపాలకవర్గ అధ్యక్షుడు శ్రీ తాళ్ళ కోటవీరయ్యచే సంఘాలకు అందచేయబడింది. ఆ నివేదికలోని మంచి చెడ్డలను జూలై 9 వ తేదీన జరుగు మిల్లు జనరల్‌బాడీలో చర్చించగలరు. ఆ చర్చకు మూలంగా ప్రతినిధులు మిల్లు చరిత్రను పరిశీలించటం అవసరం. ఇందుకై క్రింది విషయాలను తీసుకోవాలి.

పెట్టుబడిదారీ మిల్లుల నూలురేట్లకన్నా కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు నూలు రేట్లు సాధారణంగా హెచ్చుగానే వుంటున్నాయి. హెచ్చు ధరలకే విధిగా నూళ్ళను కొనాలని ఆదేశిస్తూ ఆంధ్రప్రదేశ్ చేనేత డైరెక్టరు వారిచే ఉత్తరువులను కూడా జారీ చేయించారు. పోనీ, హెచ్చు ధరలను గుంజుతున్నప్పటికీ, మిల్లులాభంతో ఉన్నదా అంటే. గతంలో సంభవించిన లక్షల తరబడి నష్టంకాక, 67-68 సంవత్సరాలంలోనే మిల్లు నికర నష్టంగా రు. 6 లక్షల 85 వేలు తేలినట్లు వార్షిక నివేదికలో తెలిపారు. ఈ నష్టానికి వారు ఈ క్రింది కారణాలను చెబుతున్నారు.

"ఈ సంవత్సరంలో జవుళి పరిశ్రమ అనేక క్లిష్ట పరిస్థితులకు లోనై, ఆర్థిక స్తోమత లేక అనేక మిల్లులు మూయబడిన పరిణామం కొనసాగింది. ఈ దశలోనే సహకార నూలు మిల్లులు అనేక చట్టాలకు లోబడి పరిమితమగు స్వేచ్ఛతో స్వల్ప పెట్టుబడితో పని చేయవలసి వచ్చింది. ఈ నష్టమును మిల్లు పాలకవర్గంవారు అతి జాగ్రత్తగా వ్యవహరించటంవల్లనే తక్కువ సంఖ్యలో ఉన్నదేతప్ప లేనియెడల ఇంకా హెచ్చు నష్టం సంభవించి వుండేది."

అయితే ఈ కారణాలు వాస్తవ పరిస్థితుల దృష్ట్యా ఆమోదయోగ్యంకావు. చీరాలకోఆపరేటివ్‌స్పిన్నింగుమిల్లుయంత్రాలు 60 నెంబరు నూలు నాణ్యానికి ప్రమాణంగలవిగా ఉన్నట్లు నివేదికలో వారు అంగీకరిస్తూ, నూలు ఉత్పత్తిలో ఎట్టి నాణ్యతకూ ప్రాముఖ్యం ఇవ్వటంలేదు. 60 నెంబరు చీరాల మిల్లునూలును వినియోగదార్లు కొనటానికే భయపడుతున్నారు. చేనేత కార్మికులు పడుగులు చేయడానికి అనువుగా ఈ నూలు లేదంటున్నారు. ఇక మార్కెట్టులో 60 నెంబరు నూలుధరలు పడిపోయినట్లుగా వారు చిత్రిస్తున్నారు. ఇది బూటకంతప్ప మరొకటి కాదు. నివేదిక సంవత్సరంలోని ధరల ప్రమాణం తగ్గలేదనే విషయం వినియోగదార్లకు బాగా తెలుసు

మరి ఈ నష్టం ఎందుకు సంభవించినట్లు? దీనికికూడా చేనేత కాంగ్రెసు నాయకులే కొన్ని సమావేశాల్లో మరో ముఖ్య కారణాన్ని చెబుతున్నారు.

మిల్లు మేనేజింగ్ డైరెక్టరుగా ఐ. ఏ. యస్. ఆఫీసరుని వేయటంవల్లా అతనికి మిల్లు విషయాలపట్ల అనుభవం లేకపోవటంవల్లా నష్టాలు వస్తున్నాయట. నిజానికి వారి వాదనతోనే సత్యంవుంటే, తీవ్రంగానే పరిశీలించటం ముఖ్యం. కానీ కోఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్లు నిర్వహణలో చేనేత కాంగ్రెసు నాయకులు అనేక విశాలమైన కుంభకోణం జరుపుతున్నట్లు బహిరంగ రహస్యంగా గతంనుంచీ బలమైన అభిప్రాయంవుంది. ఇందుకే సహకార నూలుమిల్లుల నిర్వహణ గురించి వాటి లక్షలాది నష్టాల గురించీ విచారణ జరిపించాలనే డిమాండ్‌ను చేనేతవారు చేస్తున్నారు.

కాబట్టి జూలై 9 వ తేదీన జరుగు మహాజన సభలో పాల్గొనే ప్రతినిధులు సహకార నూలు మిల్లుల నిర్వహణ విషయాలను సరిదిద్దునే విధంగా నిర్దిష్టమైన వైఖరిని అనుసరించాలి [illegible] నష్టాలకు పూర్తి కారణాలను తెలుసుకొనేందుకు సమగ్రమైన విచారణ జరపాలనీ, ఇందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా విచారణ కమిటీని నియమించాలనీ తీర్మానం చేయాలి. ఇందుకు ప్రాతిపదికగానే ప్రతినిధుల ఆలోచనా ధోరణి ఉండగలదని ఆశిస్తాను.

గాంధీ శతజయంతి ఉత్సవ సభలు

రాజమండ్రిలో

రాజమండ్రి, జూలై 7

బాపూజీ శతజయంత్యుత్సవ సందర్భంగా జిల్లాకేంద్ర ప్రచారశాఖ, జిల్లాపౌర సంబంధ శాఖ, బార్ అసోసియేషన్, టౌన్‌హాల్‌కమిటీ ఆంధ్రకేసరి యువజన సమితుల సంయుక్త ఆధ్వర్యమున త్రిదిన కార్యక్రమాలు, చలనచిత్రోత్సవములు జరిగినవి.

ప్రథమ దినమున నివేదితా కిషోర్ విహార్‌లో స్త్రీలకు ఏర్పాటు చేసిన కార్యక్రమమునకు శ్రీమతి అద్దేపల్లి వివేకానందాదేవి అధ్యక్షత వహించారు. క్రొవ్విడి లింగరాజు ప్రసంగించారు. "గాంధీజీ మహిళోద్ధరణ అనువిషయమై ప్రసంగించారు.

రెండవరోజు అప్సరిహోటల్ మేడపై జరిగిన కార్యక్రమానికి శ్రీ కొప్పూరి నాగిరెడ్డి అధ్యక్షత వహించారు, డా॥ ఎ. బి. నాగేశ్వరరావు. శ్రీ ఎమ్. ఎన్. దాశిగార్లు "గాంధీజీ స్వదేశీ ఉద్యమం" అను అంశంపై ప్రసంగించారు

మూడవరోజు వీరేశలింగం టౌన్‌హాలులో జరిగిన సమావేశమునకు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షత వహించారు. "గాంధీజీ బోధనలు - మన కర్తవ్యం" అను అంశంపై శ్రీ పోతుకూచి సూర్యనారాయణ, శ్రీ మూదిగంటి సత్యనారాయణ, శ్రీ బుద్ధవరపు సూర్యనారాయణ, వనం నాగేశ్వరరావు, మామిడి అప్పారావుగార్లు ప్రసంగించారు. గాంధీజీ బోధనలు ఎల్లకాలం నిలచిపోయేలాగ ప్రచారం చేయాలన్నారు.

రాజమండ్రి వాణిజ్య మండలి నూతన కార్యవర్గం

రాజమండ్రి జూలై 7

గతనెల 30 వ తేదీన జరిగిన రాజమండ్రి వాణిజ్యమండలి మహాజనసభలో శ్రీ ఆచాల వెంకటఅప్పారావు అధ్యక్షులుగా, శ్రీ గ్రంధి వెంకటసూర్యనారాయణమూర్తి, శ్రీ ఏ. వి. వై. రెడ్డి ఉపాధ్యక్షులుగా, శ్రీ సుబ్రద సూర్యారావు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ పడమూరి వెంకటేశ్వర్లు కోశాధికారిగాను ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

వీరుగాక మరో 13 మంది డైరెక్టరుగా ఎన్నికైనారు.

ఇదిగాక దీని కనుబంధమైన 33 వ్యాపార సంస్థల ప్రతినిధులు కూడా డైరెక్టరుగా పాలకవర్గంలో వుంటారు.

ప్రపంచ గర్భస్రావ కేంద్రంగా లండన్

లండన్, జూలై 6

బ్రిటన్‌లో గర్భస్రావలను చట్టబద్ధం చేయడంతో, వివిధ దేశాల స్త్రీలకు "లండన్" 'ప్రపంచ గర్భస్రావ కేంద్రంగా' తయారయింది.

గర్భంతోవున్న ఆడవాళ్ళంతా ఇక్కడకు పరిగెత్తుకొని రావడంలోగల పరమార్థం ఇక్కడ గర్భస్రావలను చట్టబద్ధం చేయడం, ఉన్నతవైద్య ప్రమాణాలు వుండటం, ఆడిపోసుకునే అమ్మలక్కలకు దూరం కావడమే!

సంవత్సరారంభంనుంచి ఈ విధంగా గర్భాలతోవచ్చే వీరిసంఖ్య బాగా ఎక్కువైపోయిందని, దీనిపై బ్రిటిష్ అధికారులు ఆందోళన చెందుతున్నారని తెలుస్తోంది.

వీరి విషయంలో చట్టాన్ని కాస్త కఠినంచేసే సూచనలు కనిపిస్తున్నాయి. బ్రిటన్‌లో ఆరు మాసాలు వున్నట్టుగా నిరూపించే వారికే గర్భస్రావాలను మదింప జేయాలనే బిల్లును ఈ నెల 15 వ తేదీన పార్లమెంట్‌లోని కన్సర్వేటివ్ సభ్యుడు నార్మన్ విన్‌స్టీన్ ప్రవేశ పెట్టనున్నారు.

ప్రైవేట్ అబార్షన్ క్లినిక్స్‌లో ఆపరేషన్‌కు అయ్యే ఖర్చు, విమాన ప్రయాణ వివరాలకు సంబంధించిన వ్యాపార ప్రకటనలను ప్రచురిస్తున్నట్టు వార్తా పత్రికలు తెలియజేశాయి.

గర్భస్రావం చేయించుకోడానికి విమానంనుండి దిగి దిగగానే, కొంత ముట్టజెప్పిన మీదట వారిని ఏకాఏకిన ఆసుపత్రులకు తీసుకు వెడుతున్నట్టు టాక్సీ డ్రైవర్లు అంగీకరించారు.

బ్రిటన్‌లో 14 నెలల కిందట గర్భస్రావాలు చట్టబద్ధం చేయబడ్డాయి. మే 27 నాటికి 41.496 గర్భస్రావాలు చేయబడ్డాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం గత డిసెంబర్ 31 వ తేదీనాటికి ఐదు శాతం మాత్రమే విదేశీ మహిళలకు ఆపరేషన్లు చేయబడ్డాయని తెలుస్తోంది.

జనవరి ఒకటవ తేదీనుంచి వీరి శాతం బాగా పెరిగిపోయిందని క్లినిక్‌లలో ఆపరేషన్లు జరిపే డాక్టర్లు పేర్కొన్నారు.

ప్రస్తుత లెక్కల ప్రకారం వారానికి వంద, లేక రెండు వందలమంది విదేశీ మహిళలు ఆ గర్భస్రావాలు చేయించుకొంటున్నారు. మొత్తం సంఖ్యలో ఇది 15 వ శాతం.

విదేశాలనుంచి వచ్చే స్త్రీల విషయంలో అమెరికా, కెనడా అగ్రస్థానం వహిస్తున్నాయి. తరువాత జర్మనీ. ఆ తరువాత ఇతర యూరోపా దేశాలు.

దౌలత్ నగరంలో పోలీసుల జులుం

నర్సంపేట సర్కిల్ ఇన్స్పెక్టరు అజమాయిషీలో

వరంగల్, జూలై 6

రెడ్లవాడ భూస్వామి శ్రీ ఎర్రబెల్లి జైవీరరావుకు మద్దతుగా 30 మంది సాయుధ పోలీసులు నర్సంపేట సర్కిల్ ఇన్స్పెక్టరు అజమాయిషీలో గత నెల 15 వ తేదీన దౌలత్ నగరం పైబడి స్త్రీ పురుషులనే విచక్షణ లేకుండా హింసించారు.

లంబాడీ పురుషులు, స్త్రీలు, పిల్లలను పోలీసులు కొట్టినదెబ్బలు ఇంకా మానలేదు. 20 మందిని అరెస్టుచేసి తీసుకవెళ్ళి నానా హింసలుపెట్టారు. 13 మందిని ఒకేగదిలో పెట్టి మలమూత్రాలు అందులోనే విడవమన్నారు. లాకప్‌లోవున్నవారికి సద్దులు తెచ్చినవారిని చితుకకొట్టారు.

దౌలత్‌నగరంలోని 400 ఇండ్లపై దాడి జరిపి వ్యవసాయపు పనిముట్లన్నీ రెండు ట్రాక్టర్లలో శ్రీ జైవీరరావుబంగ్లాకు తరలించారు. స్త్రీలను బండబూతులు తిట్టడం, కమ్యూనిస్టు నాయకులు శ్రీ టూక్యా గ్రామం లోకివస్తే చంపేయండి. పైపనంతా మేము చూచుకుంటామని శాసనాలను గౌరవించవలసిన పోలీసు అధికారులు అనవలసిన మాటలుకావు

ఇండ్లపై దాడి జరిపినపుడు రు. 10 నుండి రు. 100 వరకు చేతికిచిక్కినడబ్బును పోలీసులు కాజేశారు

పోలీసులు జరిపిన జులుం వివరాలను ఆంధ్రప్రదేశ్ పోలీసు ఇన్స్పెక్టరు జనరల్‌కి, ప్రదేశ్ అవినీతి నిరోధక శాఖకు, రాష్ట్ర ముఖ్యమంత్రికి, శాసన సభ్యులు శ్రీ తీగల సత్యనారాయణరావుకు మహజర్లలో తెలిపారు.

శ్రీ జైవీరరావు జరిపే ప్రజా వ్యతిరేక చర్యలు, దౌర్జన్యాలు ఈ ప్రాంత వాసులందరికీ తెలిసినదే.

టూక్యా ప్రభృతులపై అక్రమ కేసులకు యత్నం

వరంగల్‌జిల్లా రెడ్లవాడ గ్రామ భూస్వామి శ్రీ ఎర్రబెల్లి జైవీరరావు కమ్యూనిస్టు నాయకులను, వ్యవసాయ కార్మికులను అణచేందుకు దొంగకేసులు బనాయించే ప్రయత్నంలో వున్నాడు.

వరంగల్‌జిల్లా వ్యవసాయ కార్మికసంఘ ఉపాధ్యక్షులు శ్రీ అజ్మీర్ టూక్యాతోపాటు 23 మందిని పోలీసులు గతనెల 15 వ తేదీన అరెస్టుచేసి 24 వ తేదీన బెయిల్‌పై విడుదల చేశారు. రెడ్లవాడ గ్రామం శివారులో తిరుగరాదనే షరతు విధిస్తూ బెయిల్ మంజూరు అయింది.

బెయిల్‌లోని ఈ అంశను ఆసరాగా చూచుకొని శ్రీ టూక్యాను మరికొందరిని తిరిగి అరెస్టు చేయించే వుద్దేశంతో తన ప్రయివేటు అడవిలో కర్ర కొట్టించాడనీ, కంచెలో పశువులను మేపించాడని శ్రీ జైవీరరావు అసత్య ప్రచారం గావిస్తున్నాడు.

తన పాలేర్లను అడ్డపాట తండకుతోలి ఆ తండకొని లంబాడీ నాయకులను తన బంగ్లాకు రప్పించుకొని తాను గావిస్తున్న అసత్యప్రచారాన్ని బలపరచవలసిందిగా కోరాడు.

అందుకు వారు నిరాకరించి శ్రీ టూక్యా నిజాయితీగల కార్యకర్త అని. అతడు అలాంటిపని చెయ్యడని. దొంగసాక్ష్యాలతో తిరిగి అతనిపై కేసులుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు నిర్భయంగా సమాధానం చెప్పారు.

శ్రీ టూక్యా అక్రమమైన కార్యాలేమైనా చేస్తే మాకు చూపెట్టండని ఆక్రమంగా దొంగ కేసులు బనాయించడం సబబుకాదని వారు భూస్వామికి చెప్పారు.

అందుకు పోలీసులు నేనేమి చెపితే అది చేస్తారని, టూక్యాను అతని పార్టీ వారిని ఏమైనా చేయగలనని భూస్వామి అధికార పటాటోపాన్ని ప్రదర్శించాడు.

కుయుక్తులు పన్నే జమీందారు మాటలు నమ్మి కల్పిత కేసులు పెట్టరాదని లోగడ పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఇక్కడి ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

విజయనగరం

జిల్లా మార్కెటింగ్ సెంట్రల్ స్టోర్సు డైరెక్టరుకు నోటీసులు

రు. 37,500 సర్‌ఛార్జి చెల్లించాల్సిందిగా

విజయనగరం, జూలై 7

విజయనగరంలో వున్న జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సెంట్రల్ స్టోర్స్‌లోని 9 మంది డైరెక్టర్లకు రు. 37,500 లు సర్ ఛార్జి నిమిత్తం చెలించాల్సిందిగా జిల్లా కలెక్టర్ శ్రీ శివరాం రాం నోటీసులు జారీ చేశారు. తత్ఫలితంగా కొంతమంది సభ్యులు రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.

1963 జూన్ నెలలో స్టోర్సు ఆవరణలో బిల్డింగు నిర్మాణం జరుగుతుండగా కూలిపోయి ఒక ఆసామీ చనిపోయిన విషయం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

ఈ నిర్మాణం జరుగుటలో ఆనాడు బోర్డువారు ఆనాటి కంట్రాక్టరుతో లాలూచీ అయి బిల్డింగు నిర్మాణంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనందువలన కూలిపోయినదనీ, ఆ బిల్డింగునకు సంబంధించిన మొత్తమునకు మాత్రమే ఈ నోటీసులు జారీ చేయబడినవని తెలుస్తూంది.

ఈ స్టోర్సునకు ఆనాటి డైరెక్టర్ల బోర్డులో (1) శ్రీ పూసపాటి మాధవవర్మ (అధ్యక్షులు), (2) శ్రీ కోళ్ళ అప్పలనాయుడు శాసనసభ్యుడు, శ్రీ భట్టం (గూపురు చెందినఇండిపెండెంటు)(3) శ్రీ మద్దిల చిన సూర్యనారాయణ ఉరఫ్ చిన్న (కొన్నిలదు). (4) శ్రీ గెద్దం చలపతిరావు (పాయకరావుపేట), (5) శ్రీ ఇందలి ఆదినారాయణ (అనకాపల్లి). (6) శ్రీ కొణజాల రాము నాయుడు (అనకాపల్లి). (7) శ్రీ కాళ్ళకూరి కృష్ణారావు (పొందూరు), (8) శ్రీ నక్కాన వీరభద్రస్వామి (విజయనగరం సెకండు క్లాసు బెంచికోర్టు ప్రెసిడెంటు), (9) శ్రీ గొల్ల అప్పలనాయుడు (గంట్యాడవద్ద, రామభద్రపురం) వున్నారు.

వీరిలో శ్రీ కోళ్ళ అప్పలనాయుడు శ్రీ మద్దిల చిన సూర్యనారాయణగార్లు రాజీనామాలు పంపినారని తెలుస్తున్నది.

రాజీనామాలు ఇచ్చినప్పటికీ ఆస్తులు జప్తుచేసి అయినాసరే డబ్బు వసూలుకు జిల్లాకలెక్టరు శ్రీ పి. యల్. శివరాం తగు చర్యలు తీసుకుంటున్నారని రూఢిగా తెలియవచ్చింది.

ఈ స్టోర్సు డైరెక్టర్ల బోర్డునకు ఇంతవరకు శ్రీ వర్మగారే అధ్యక్షులుగా ఉంటున్నారు. వీరికి అనేక సంవత్సరములలో కోఆపరేటివ్ సంస్థల ఉద్ధరణకోసమే ఆయన పుట్టినట్లు [illegible] బహుమతులు కూడా పొందినటువంటి ప్రముఖ కాంగ్రెసువాది, ఈ స్టోర్సుకు సంబంధించిన అనేక అభియోగాలు ఈయనపైన వున్నవి.

సైకిల్‌తో బస్సు ఢీ: ఒకని మృతి

(విశాలాంధ్ర విలేకరి)

అంబాజీపేట, జూలై 7

తూర్పు గోదావరిజిల్లా బండార్లంక సమీపంలో కౌశిక వంతెన వద్ద జూన్ 30 వ తేదీ మధ్యాహ్నం అంబాజీపేటకు చెందిన శ్రీ నార్కెడమిల్లి వెంకట్రాజు అను వ్యక్తి సైకిల్‌పై వెళ్ళుచుండగా ఎ. పి. వి. 2818 పల్లంకుర్రు - రాజోలు బస్సు ఢీకొన్న ఫలితంగా తీవ్ర గాయాలతో అమలాపురం ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చబడి మరణించాడు. అంబాజీపేట పోలీసులు బస్సుతోసహా డ్రైవరును కష్టడీలోకి తీసుకున్నారు. ప్రమాదం జరిగిన తరువాత సుమారు 1½ గంటల వరకు గాయపడిన వ్యక్తి ఎట్టి వైద్యసదుపాయంలేక రోడ్డుపై పడి వున్నట్లు. కనీసం ప్రథమ చికిత్సచేసే తలపుతో అంబాజీపేట రూరల్ ఆస్పత్రివార్ని కలవగా, తమకు సుమారు 2 నెలలుగా ఏ విధమైన మందులు ప్రభుత్వం సరఫరా చేయడంలేదని ఆ డాక్టరు తెలిపినట్లు తెలుస్తూంది.

ఇదే బస్సు గతమార్చి 10 వ తేదీన అంబాజీపేటసెంటర్ సమీపంలో ఒకహరిజన యువకుడు సైకిల్‌పై పోతుండగా ఢీకొన్న ఫలితంగా తీవ్రంగా గాయపడటం జరిగింది.

హెచ్చు ఆదాయార్జన గల్గిన కోనసీమ బస్సుల వేగాన్ని పరిమితం చేయటం అత్యవసరం, ఇటీవలనా పలు ప్రాంతాలలో ప్రజలకు బస్సులవారికీ తరచూ ఘర్షణలు సంభవిస్తున్నాయి. [illegible] పద్ధతులు ప్రక్కకు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే బస్సులవార్ని గట్టిగా అదుపులో పెట్టడం అధికార్ల కర్తవ్యంగా జనాసీకం భావిస్తూంది.

దర్యాప్తుపై ప్రజల అనుమానం

కౌశిక వంతెనవద్ద గత నెల 30 న జరిగిన బస్సు ప్రమాదం సందర్భంగా పోలీసు ఉన్నతాధికార్లు దర్యాప్తు ప్రారంభించారు. అంబాజీపేట సబ్‌ఇన్స్పెక్టరు జామీనుపై విడుదల చేసిన బస్సు డ్రైవరును, బస్సును అమలాపురం సర్కిల్‌ఇన్స్పెక్టర్ శ్రీ కె. ప్రేమయ్య మరలా కష్టడీలోనికి తీసికొన్నారు ఆయన పనుపున మోటారు వాహనాల అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం. వి. సుబ్బారావు బస్సు యాంత్రిక స్థితిని తనిఖీ చేశారు.

సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రమాద స్థలానికి వెళ్ళి స్వయంగా పరిశీలన గావించారు. ప్రమాదానికి, ఒకవ్యక్తి మరణానికి కారణమైన బస్సు డ్రైవరును, అంబాజీపేట పోలీసు వారు వెనువెంటనే విడిచిపెట్టడం ప్రజలలో తీవ్ర అలజడి కలిగించింది. (వి.వి.)

రాష్ట్ర సమైక్యతను కాపాడాలి

వరంగల్ తాలూకా కమ్యూనిస్టు కార్యకర్తల తీర్మానం

వరంగల్, జూలై 7

తెలుగు దేశాన్ని ముక్కచెక్కలుగా చేయటం జరుగరాదని గతనెల 28 వ తేదీన వర్ధన్నపేట పంచాయితీ సమితిలోని కొండూరు గ్రామంలో జరిగిన కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఈ సమావేశానికి వర్ధన్నపేట. జనగాం ఫిర్కాలకు చెందిన కమ్యూనిస్టుపార్టీ ముఖ్య కార్యకర్తలు హాజరైనారు. సభకు శ్రీ మరెపెల్లి సోమయ్య అధ్యక్షత వహించారు.

సమావేశంలో కమ్యూనిస్టు నాయకులు, రైతుసంఘ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులైన శ్రీయుతులు యం. మహబూబ్, రాజమల్లు, మారెపెల్లి యెల్లయ్య, భూక్యాలాక్యా ప్రస్తుత రాష్ట్ర సమస్యలపైనను, రైతు, వ్యవసాయ కార్మిక సంఘ ఉద్యమాలపైన ప్రసంగించారు.

ఈ సమావేశానికి తమ్మడపెల్లి, దమ్మన్నపేట. కొలన్‌పల్లి. కేశవాపురం, ఆరెగూడెం, ఓబులాపురం, రామవరం, మొరిపిరాల, కాట్రపల్లి, వర్ధన్నపేటనుండి 55 మంది హాజరైనారు.

సమావేశానికి ముందుగా డాక్టరు జాకిర్ హుస్సేన్, శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి మృతులకూ ఇటీవల తుపానులో మరణించిన వారిపట్ల సంతాపాన్ని వ్యక్తంచేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

తీర్మానాలు

కరువుకు గురౌతున్న ప్రాంతాలలో చౌక డిపోలు తెరవాలని, బంజరు సాగుదార్లకు పట్టాలు మంజూరుచేయాలనీ, భూస్వాముల ఆక్రమణలో వున్న బంజర్లను స్వాధీనం చేసుకోవాలనీ, వ్యవసాయ కార్మికుల వేతనాల చట్టాన్ని అమలుపరచాలనీ, రాష్ట్ర సమైక్యత కాపాడబడాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

వ్యవసాయ కార్మిక సమస్యలపై శ్రీయుతులు యం. మహబూబ్, కె. రాజమల్లు, యం. యెల్లయ్య, భూక్యాలాక్యా వరంగల్ తాలూకాలో వారం రోజులు పర్యటిస్తారు.

బీహార్లో రాష్ట్రపతిపాలన

రాష్ట్ర కాంగ్రెసు నాయకుల ఖండన

పాట్నా, జూలై 6

బీహార్‌లో రాష్ట్రపతి పాలన విధించినందుకు కాంగ్రెస్ నాయకత్వానగల పార్టీలు నేడు ఖండించాయి.

318 మంది సభ్యులుగల శాసనసభలో 185 మంది ప్లేను సమర్పించినప్పటికీ రాష్ట్రపతి పాలన విధించాలని గవర్నర్ సిఫారసు చేసినందుకు ఆ పార్టీలు తమ విచారాన్ని వ్యక్తం చేశాయి.

గవర్నరునుతొలగించాలని, ఆయనముందు నల్లజెండాల ప్రదర్శన జరుపాలని శాసన సభ్యులు శ్రీ రామానంద్ యాదవ్ అన్నారు.

కాంగ్రెస్ నాయకత్వాన గల మిశ్రమ వర్గాలకు శాసన సభలో మెజారిటీ వున్నదని సమావేశంలో తీర్మానం ఆమోదించబడింది.

ఢిల్లీలో తాము జరిపిన చర్చల వివరాలను తొలుత మాజీ ముఖ్య మంత్రి శ్రీ హరిహర సింగ్, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎ. పి. శర్మ సమావేశంలో తెలిపారు. సభ్యులంతా దృఢ నిశ్చయంతో వున్నచో రెండు నెలల్లోగానే రాష్ట్రపతి పాలన తొలగింపబడుతుందని వారు చెప్పారు.

పార్టీ ఫిరాయింపుదార్లతో మంత్రివర్గం ఏర్పాటుపై కొందరు అనుమానాన్ని వ్యక్తం చేశారు.

ఫిరాయింపుదార్లను ఖండించాలని, వారు రాజకీయ మోసగాండ్రని ప్రకటించాలని శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్‌సింగ్ అన్నారు.

మహేష్ ప్రసాద్ ప్రకటన

బీహార్‌లో ప్రజాతంత్ర సమూనా ప్రభుత్వ ఏర్పాటుకు ఢిల్లీ కాంగ్రెస్ నాయకులు చాలా ఆతురతతోనున్నారని బీహార్ కాంగ్రెస్‌శాసన సభపార్టీ మాజీ నాయకుడు శ్రీ మహేష్ ప్రసాద్‌సిన్హా నేడు యిక్కడ అన్నారు.

ప్రధాని, హోం మంత్రి. శ్రీ నిజలింగప్పతో జరిపిన చర్చలు సంతృప్తి నిచ్చాయని ఆయన తెలిపారు.

త్వరలోనే గవర్నర్‌కు సలహాదారుల నియామకం

బీహార్ గవర్నర్ నిత్యానంద కనుంగో త్వరలోనే సలహాదారులను నియమిస్తారని తెలియ వచ్చింది. శ్రీ కనుంగో రేపు ఢిల్లీ వెళ్లి చర్చలు జరిపిన అనంతరం ఈనియామకం జరుగవచ్చునని తెలుస్తున్నది.

ప్రభుత్వ సిబ్బందికి గవర్నర్ హితవు

రాష్ట్రపతి పాలనక్రింద పరిపాలనా వ్యవహారాలు త్వరితంగా కొనసాగించేందుకు కష్టించి పనిచేయాలని నేటి ఉదయం గవర్నర్ కనుంగో ప్రభుత్వ సిబ్బందిని ఆదేశించారు.

రాష్ట్ర సచివాలయం అధికారుల సమావేశంలో మాట్లాడుతూ లోగడ ఆరునెలలు మాత్రమే రాష్ట్రపతిపాలన విధించబడిందనీ, యిప్పుడు ఎంతవరకు కొనసాగవలసి వుంటుందో తెలియదని అన్నారు.

రేడియో ప్రసంగం

రాష్ట్రపతి శాసనసభను సస్పెండు చేయటంతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు విషయం నెమ్మదిగా, శాంతియుతంగా ఆలోచించుకునేందుకు సమయం దొరికిందని నేడు గవర్నర్ నిత్యానంద కనుంగో రేడియో ప్రసంగం గావించారు.

తమ ప్రభుత్వం నిర్వహణ, జాగ్రతల ప్రాతిపదిక పైననే జరుగుతుందనీ, సాంఘిక సంక్షేమానికి కొత్త చర్యలేవీ తీసుకోబడవనీ, పరిపాలనలో కూడా మార్పులు ఏమీ వుండవని ఆయన అన్నారు.

జోస్యం పేరుతో ప్రజా వంచన

అళ్ళగడ్డలో

అళ్ళగడ్డ, జూలై 7

కర్నూలు జిల్లా అళ్ళగడ్డలో సుబ్బరాజు అను వ్యక్తి ఎవరికైనా తన మనస్సులో వున్న కోర్కెలను చెప్పగలననీ పశువులకు, ఇండ్లకు అరిష్టాల తొలగింపుకు తాయతులు వేయగలననీ దొంగతనాల విషయంలో స్పష్టంగా దొంగవాడిపేరు చెప్పగలనని ప్రజలను దగాచేసి డబ్బు విపరీతంగా కాజేశాడు.

ప్రజలకు జరుగుచున్న అన్యాయాలను పట్టణ సత్యాన్వేషణ సంఘం గుర్తించింది. గత నెల 20 తేదీన ఈసంఘంవారిని కలుసుకొని పరీక్ష పెట్టింది. ఈపరీక్షలో శ్రీసుబ్బరాజు ఓటమిపొంది. తన బూటకాన్ని అంగీకరించి పరారు అయ్యాడు.

వీరు 1967 సం॥లో దాదాపురం గ్రామానికి వచ్చి "లక్ష్మణరాజు అను పేరుతో కొంతమంది రైతులకు మాయమాటలు చెప్పి పైకం హరించి, పరారి అయినట్లు తెలుస్తుంది. పై వ్యక్తి వంచనకు ప్రజలు లొంగవద్దని సత్యాన్వేషణకమిటీ హెచ్చరిక చేస్తున్నది.

రెండవసారి కూడా లంక భూముల పాట నిలుపుదల

రేపల్లె జూలై 7

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకాకు చెందిన పెల్లటూరు తదితర గ్రామాలకు చెందిన లంకభూములకు రెండవసారికూడా పాటలు పాడేవారు రాలేదు.

మొదటిసారి జూన్ 25, 26 లో పాటకు పెట్టారు. ఎవరూ పాడనందున జూలై 2 కు వాయిదా వేశారు. ఆ రోజు ఎవరూ రానందున జూలై 14 న ఆ యా గ్రామాలలోనే పాటలు [illegible]. పాటలు ఎవరూ పాడకుండా కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీ, స్వతంత్ర పార్టీ, కాంగ్రెసులోని కొందరు [illegible] సమన్వయ కమిటీగా [illegible].

జాతీయ పథకాల్లో యువకుల భాగస్వామ్యం

కేంద్ర విద్యామంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 6

జాతీయ అభివృద్ధి పథకాల్లో యువకులు పెద్ద యెత్తున శక్తివంతంగా పాల్గొనాలని కేంద్ర విద్యామంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు నేడు పిలుపు యిచ్చారు.

అంతర్జాతీయ సహకారానికి భారత కౌన్సిల్ "యువకులు, నూతనసవాళ్ళు" అనే అంశంపై ఏర్పాటుచేసిన గోష్ఠిని ప్రారంభిస్తూ యువకులు దేశంలో ప్రధానమైన కర్తవ్యాలను నిర్వహించాలని డాక్టర్ రావు చెప్పారు.

వృద్ధులు తక్షణ లక్ష్యం కోసమే పని చేస్తుండగా, యువకులు వాస్తవిక దృక్పథం నుండి భవిష్యత్తును అవగాహన చేసుకుని, సమాజ అభ్యున్నతికై దీర్ఘకాల పథకాలలో ధైర్యంగా పని చేయగలుగుతారని అన్నారు.

నేటి యువకులు అనేక క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారనీ, వాటిని మరింత శక్తివంతంగా ఎదుర్కొనడానికి వారు సంఘటితపడి, తమ సమస్యలను చర్చించి, వాటికి తమ స్వంత పరిష్కారమార్గాలను రూపొందించుకోవాలనిఅన్నారు.

ఒక పెద్ద జాతీయ ఉద్యమం అవశ్యకత కలదనీ, అందులో యువకులు చిన్న చిన్న దళాలుగా ఏర్పడి తమతమ ప్రాంతాల సమస్యలను చర్చించుకోవచ్చుననీ అన్నారు.

తాము ఎదుర్కొంటున్న సవాళ్లు ఏమిటి? వాటి పరిష్కారానికి తాము ఏమి చెయ్యగలం అని యువకులు తమకు తాముగా ప్రశ్నించుకోవాలనీ, ఆ విధంగా చెయ్యడంవల్ల వారికి స్వంత మార్గం దొరుకుతుందనీ ఆయన అన్నారు.

హింసావాదులు, రౌడీవర్గాలు, నినాదాలు వల్లించే పద్ధతులనుండి యువకులు వైదొలగి, దేశ స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోడానికి, స్వతంత్ర భారతదేశం వెనుక గల ఉత్సాహం, వాంఛలకోసం పనిచెయ్యాలని అన్నారు.

సమ్మెలు, ప్రదర్శనలు, ధర్నాలలో పాల్గొన రాదని యువకులకు ఆయన సలహా యిచ్చారు.

యువకుల్లోని సాహసోపేత భావాలను ప్రశంసించి అన్ని కష్టాలను మానవతా భావం అధిగమించగలదనే విశ్వాసాన్ని ఆ భావం కలగజేస్తుందని అన్నారు.

ప్రధానితో విదేశాంగ మంత్రి భేటీ

న్యూఢిల్లీ, జూలై 6

భారత విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేటిరాత్రి అమెరికా వెళుతున్నదృష్ట్యా భారత ప్రధాని ఇందిరాగాంధీని నేడు కలుసుకున్నారు.

దినేష్‌సింగ్‌తోబాటు విదేశ వాణిజ్య మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్, విదేశాంగ మంత్రిత్వశాఖ యితర అధికారులు అమెరికా వెడతారు.

భారత హెవీ వెసల్స్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభం

విశాఖపట్నం, జూలై 6

భారత్ హెవీ వెసల్స్ అండ్ ప్లేట్సు ఫ్యాక్టరీ ఉత్పత్తి కార్యకలాపాలను కేంద్ర ఉక్కు శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు ప్రారంభించారు.

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ ఆర్డరు యిచ్చిన విడిభాగాల ఉత్పత్తితో ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించబడింది. సుమారు రు 11 లక్షల విలువచేసే విడిభాగాలు ఫ్యాక్టరీకి ఆర్డర్లు యివ్వబడ్డాయి.

ఫ్యాక్టరీ కార్మికుల కాంటీన్‌ను కూడా కేంద్ర మంత్రి ప్రారంభించారు.

కొరియా-సోవియట్ స్నేహ ఒప్పందం పట్ల విశ్వాసం

టోక్యో, జూలై 8

కొరియా - సోవియట్ స్నేహ ఒప్పందం క్రింద సోషలిస్టు శిబిరం తూర్పుసరిహద్దు రక్షణకు ఉత్తర కొరియా విశ్వసనీయంగా పూనుకుంటుందని శపథం చేసింది.

సోవియట్ - కొరియా స్నేహ ఒప్పందం ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా, ఉత్తర కొరియా కమ్యూనిస్టు పార్టీ పత్రిక రోడాంగ్ షిన్‌మూన్ ఒక వ్యాసం ప్రచురించింది.

సోవియట్ యూనియన్ ఉత్తర కొరియాల భద్రతలను, విప్లవ ఫలితాలను, సామ్రాజ్యవాద ప్రపంచ దురాక్రమణ నుండి కాపాడటానికి కొరియా, సోవియట్ ప్రజలు చేసుకున్న దృఢ నిశ్చయాన్ని ఆ ఒప్పందం వెల్లడిస్తోందని ఆ వ్యాసంలో తెలియజేసింది.

75 మంది అమెరికా ఇండియన్‌లను 28 వేల డాలర్లకు బానిసలుగా అమ్మినట్లు 'లారిపబ్లికా' పత్రిక తెలిపింది.

కల్తీనిరోధకచట్టం సవరణకై విజ్ఞప్తి

పశ్చిమ గోదావరి వాణిజ్య మండలి సభలో

ఏలూరు, జూన్ 6

పశ్చిమగోదావరిజిల్లా మర్చంట్స్‌ఛాంబర్ రజితోత్సవ సందర్భంగా రెండవ రోజు సభ నేడిక్కడ ఎ. యం. హెచ్. ఏ. హాలులో ప్రారంభమయింది.

అఖిలభారత కాంగ్రెసుపార్టీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యులు అయిన శ్రీ పెండెకంటి వెంకటసుబ్బయ్య సభకు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో ప్రచురించిన సావనీర్‌ను కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ బి. యస్. మూర్తి ఆవిష్కరించారు. మర్చంట్స్ ఛాంబర్ తరఫున కేంద్ర మంత్రికి, శ్రీ వెంకటసుబ్బయ్యకు వ్యాపారస్తులు కోర్కెల వినతి పత్రాన్ని సమర్పించారు.

మహాసభను పార్లమెంట్లు సభ్యులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ ప్రారంభిస్తూ వర్తకం మొదలుకొని కాలేజీ సీట్లవరకు బ్లాక్‌మార్కెట్ జరుగుతున్నదని, ప్రజలు కాంగ్రెసును విమర్శించటంలో తప్పులేదని అన్నారు. బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టటానికి ప్రజలు, వర్తకులు ముందుకు వచ్చి ప్రభుత్వానికి తోడ్పడాలని కోరారు.

సావనీరును ఆవిష్కరిస్తూ కేంద్ర మంత్రి శ్రీ బి. యస్. మూర్తి మాట్లాడుతూ దేశంలో 75 శాతం మంది చాలీచాలని తిండి తింటున్నారని, ఆ ఆహారం కూడా పుష్టికరమైనది కాదని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి నష్టకరమైన కల్తీపదార్థాలు తినటం మరింత ఘోరమని, కల్తీని నిరోధించేందుకు కల్తీ నిరోధక చట్టం అవసరమయిందనిఅన్నారు. కల్తీ జరగకుండా వర్తకులు తమంతట తాముగా కమిటీలు ఏర్పరచుకొని తనిఖీ చేయుచూ ప్రభుత్వంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

తరువాత శాసనమండలి సభ్యులు శ్రీ కోశయ్య మాట్లాడుతూ, నిద్రపోతున్న వారిని లేపటం సులభమని, నిద్రనటించేవారిని లేపటం కష్టమని అన్నారు. మంత్రిగారికి ఈ విషయాలు తెలుసునని తెలిసే ఆయన ఈవిధంగా మాట్లాడుతున్నారని అన్నారు. కల్తీచేసే బడా వ్యాపారులను వదిలి, చిన్న వ్యాపారులకు కల్తీ నిరోధక చట్టం క్రింద శిక్షలు విధించడం అన్యాయమని అన్నారు. ఉప్పులో ఉప్పు సారం తగ్గితే దానికి ప్రకృతిదే బాధ్యతగాని, వర్తకులేవిధంగా బాధ్యులవుతారని ప్రశ్నించారు.

ఛాంబర్ అధ్యక్షులు శ్రీ వేరెళ్ళ రాజయ్య మాట్లాడుతూ, ప్రభుత్వమే ప్రమాణాలు గల సరకును సరఫరాచేసి వర్తకునిచేత అమ్మించాలని కోరారు. అందేకాని కల్తీ నిరోధక చట్టం అమలుపరచటం భావ్యం కాదని అన్నారు.

ప్రభుత్వ సంస్థ అయిన ఆహార కార్పొరేషన్ వద్ద చెడిపోయిన శనగలు ఒక బస్తా కొంటే 5 బస్తాల బియ్యాన్ని యిష్టం వచ్చిన ధరకు, యిష్టం వచ్చిన వారికి అమ్ముకునేందుకు అనుమతిస్తున్నారని, కల్తీ నిరోధక చట్టం నిబంధనలు ప్రభుత్వ సంస్థకు ఎందుకు వర్తించవని ప్రశ్నించారు.

ఏలూరు-కైకలూరు-కొల్లేరు ప్రాంతం మధ్య రోడ్డు నిర్మించాలని, ఆ విధంగా అయితే కృష్ణా - గోదావరి జిల్లాల మధ్య వాణిజ్యం పెరుగుతుందని శ్రీ రాజయ్య సూచించారు.

సభలో యింకా శ్రీ కె. వెంకటేశ్వర్లు, శ్రీ పచ్చిపులుసు సుబ్బారావు, తదితరులు మాట్లాడారు.

సభ ప్రారంభించే ముందు బ్యాండ్ వాయిద్యాలతో పట్టణ వీధులలో ఊరేగింపు జరిపారు, విద్యుద్దీపాలతో సభాస్థలిని అలంకరించారు.

సభానంతరం చిరంజీవి యడవల్లి లీలాధర్ (8 సంవత్సరాల బాలుడు) స్క్రీన్ ప్లే ప్రదర్శించారు.

వినతిపత్రంలోని అంశాలు

మంత్రికి ఛాంబర్ తరఫున సమర్పించిన వినతిపత్రంలో ఈ క్రింది అంశాలు వున్నాయి:

వర్తకులు చేయని, చేయలేని నేరాలకు నెలలు తక్కువకాకుండా శిక్ష విధిస్తున్నారు. ఉప్పులో సోడియంక్లోరైడ్, బెల్లం, పంచదారలలోన క్రోజ్‌సూనెగెంటలోసూనెపాళ్ళు యింత, యింత శాతం వుండాలని ప్రభుత్వం నిర్ణయించింది. లేని సందర్భంలో శిక్ష విధిస్తున్నారు. ఉప్పులో సోడియం క్లోరైడ్ తక్కువ శాతం వుంటే ఆరోగ్యానికి భంగకరమా? 6 నెలలు శిక్ష విధించవలసిందేనా? కల్తీ నిరోధక చట్టంలో వున్న యిటువంటి లొసుగులను సవరించాలని ఆ వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

చట్టానికి అవసరమయిన సవరణ కలుగ చేసేవరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, మున్సిపల్ ఛైర్మన్, వ్యాపారస్తుల ప్రతినిధితో ఒక బోర్డును నియమించి కల్తీ నిరోధక చట్టం క్రింద కేసులపై పరిశీలన జరిపించి వ్యవహరించాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు.

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి వర్గ సమావేశం

తిరువనంతపురంలో ప్రారంభం

తిరువనంతపురం, జూలై 6

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శి వర్గ సమావేశం ఈ రోజు సాయంత్రం యిక్కడ ప్రారంభం అయింది. సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది, అంతకు ముందు ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ భూపేష్ గుప్తా, సర్దేశాయ్‌లు విమానంలో వచ్చారు.

వారికి కేరళ కమ్యూనిస్టు మంత్రులు శ్రీ గోవిందన్‌నాయర్, టి. వి. థామస్, కేరళ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కుమారన్ తదితరులు స్వాగతం చెప్పారు.

శ్రీ డాంగే జూలై 8 న యిక్కడకు చేరుకుంటారు.

ఆ రోజునుండి కేంద్ర కార్యవర్గ సమావేశం ప్రారంభం అయి 5 రోజులపాటు జరుగుతుంది.

కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ యోగీంద్రశర్మ, భవానీసేన్, యన్. కె. కృష్ణన్, అవతార్‌సింగ్ మల్హోత్రా, అచ్యుత్ మీనన్‌లు యిదివరకే యిక్కడకు చేరుకున్నారు.

ప్రాంతీయ ఆర్థిక అసమానతలు

జయప్రకాశ్ హెచ్చరిక

కలకత్తా, జూలై 6

ప్రాంతీయ ఆర్థిక అసమానతలు తొలగించని పక్షంలో యింకా మరికొన్ని తెలంగాణా ఉద్యమం లాంటివి ప్రారంభం కాగలవని సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాష్ నారాయణ్ నేడిక్కడ చెప్పారు.

జాతీయ సమైక్యత అన్న విషయంపై టేక్‌చంద్ కె. షా స్మారక ప్రసంగాలలో ఆయన పాల్గొంటూ, దానితో రాజకీయ పెత్తనం వున్నదని పిర్యాదులు వస్తున్నా, తెలంగాణా సమస్య పూర్తిగా ఆర్థిక సమస్య అని అన్నారు.

తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేయాలన్న డిమాండ్ గానీ, అలాంటి ఇతర డిమాండ్లు గానీ జాతీయ విచ్ఛిన్నతకు సూచనలు అని చెప్పడం పొరపాటు అని అన్నారు.

పిట్టలవానిపాలెంలో జూనియర్ కాలేజి

చందోలు, జూలై 6

1969-70 వ సంవత్సరంలో గుంటూరుజిల్లా పిట్టలవానిపాలెంలో ఆర్ట్సు, సైన్సు గ్రూపులతో యింటర్‌మీడియట్ కోర్సు ప్రారంభించుటకుగాను గవర్నమెంటు ఉత్తర్వులు యిచ్చిన దృష్ట్యా "ది రామకృష్ణా ఎడ్యుకేషన్ సొసైటీ," పిట్టలవానిపాలెంవారు ప్రభుత్వం కోరిన స్థలం కేటాయించారు.

కావలసిన డబ్బు లక్ష రూపాయలు విరాళాన్ని బ్యాంక్‌లో జమకట్టారు.

భారత్ ఎగుమతులు పెరుగుదల

న్యూఢిల్లీ, జూలై 5

1968-69 సంవత్సరం 12 నెలలకు సంబంధించిన సమాచారాన్నిబట్టి పెరిగిన ఎగుమతులు రు. 161 కోట్లలోను అధిక భాగం ఇంజనీరింగ్ సరుకులు, ఇనుము, ఉక్కుతోసహా సంప్రదాయేతర సరుకులకు సంబంధించిన ఎగుమతులే.

1969 మార్చి నాటి తాత్కాలిక లెక్కల ప్రాతిపదికపైన రు. 1358.6 కోట్లు ఎగుమతులు వుంటాయని తెలిసింది. మొత్తం ఎగుమతులు రు. 1360 కోట్లు. 1967-68 సంవత్సరం ఎగుమతులు రు. 1198.69 కోట్లతో పోల్చినప్పుడు యిప్పటి ఎగుమతులు 13.5 శాతం ఎక్కువ. ఉత్పత్తి చేయబడిన, అర్థ ఉత్పత్తి చేయబడిన సరుకుల ఎగుమతుల పెరుగుదల 20 శాతం కాగా, ముడిఖనిజాలతో సహా ప్రాథమిక ఉత్పత్తుల ఎగుమతులు మూడు శాతం పెరిగింది.

1968-69 సంవత్సరంలో దిగుమతులు మొత్తం రు. 1785.84 కోట్లు. 1969 మార్చి తాత్కాలిక దిగుమతుల ప్రాతిపదికపై యీ సమాచారం లభించింది. 1968-69 సంవత్సరం వాణిజ్యంలో ఏర్పడిన వ్యత్యాసంలో రు. 350 కోట్లు పడిపోయింది. 1967-68 సంవత్సరంతో పోల్చినప్పుడు, యీ సంవత్సరం కాయధాన్యాల, కాయధాన్యాల ఉత్పత్తుల, యంత్రాల, రవాణా పరికరాల దిగుమతులు, నూనెలు, కొవ్వు పదార్థాలు, ఇనుము, ఉక్కు దిగుమతులు తక్కువగా వున్నాయి.

కొన్ని ప్రాథమిక ఉత్పత్తుల ఎగుమతులు ప్రధానంగా తగ్గిపోయాయి. కాని తేయాకు, పంచదార, సుగంధద్రవ్యాలు, ఇనుము, ఉక్కు ఎగుమతుల తగ్గుదలకు యూనిట్ ధరల తగ్గుదల ప్రధాన కారణం.

1968-69 లో జనపనార ఎగుమతులు గణనీయంగా పడిపోయాయి. 1967-68 సంవత్సరం ఎగుమతులతో పోలిస్తే జనపనార ఎగుమతులు రు. 16 కోట్లు తగ్గిపోయాయి.

అయితే 1968-69 లో ఆసియా, ఓషియానియా మండలానికి, ఇకేఫ్ దేశాలకు ఎగుమతులు గణనీయంగా పెరిగినందువల్ల 60 శాతం ఎగుమతులు అధికమయాయి. సూయజ్ కాలవను మూసివుంచడం ఇందుకు ఒక ప్రధాన కారణం.

ఇకేఫ్ దేశాలకు రు. 74 కోట్లు. పశ్చిమాసియా దేశాలకు రు. 22 కోట్లు. తూర్పు యూరోపియన్ దేశాలకు రు. 40 కోట్లు, యూరోపియన్ కామన్ మార్కెట్టు దేశాలకు రు. 22 కోట్లు ఎగుమతులు పెరిగాయి. బ్రిటన్‌కు రు. 27.5 కోట్లు ఎగుమతులు తగ్గిపోయాయి

శ్రీ కృష్ణమీనన్ మాస్కో ఆగమనం

మాస్కో, జూలై 6

సోవియట్ యూనియన్‌లో వారం రోజులపాటు పర్యటన జరిపేందుకు శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు కైరో నుండి మాస్కో వచ్చారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్, తదితర నాయకులతో కైరోలో శ్రీ మీనన్ సంప్రతింపులు జరిపిన దృష్ట్యా, ఆయన యిక్కడ సోవియట్ అగ్రనాయకులను కల్సుకునే అవకాశం వుంది.

రుమేనియా విదేశ విధానంలో మార్పులేదని ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 7

ఈ నెలాఖరులో నిక్సన్ తమ దేశంలో పర్యటించనున్నాడన్న అంశాన్ని బట్టి రుమేనియా విదేశాంగ విధానంలో మార్పులు రాబోతున్నట్లు తలచరాదని భారతదేశంలో రుమేనియా రాయబారి ఆరెల్ ఆర్డెలీనూ నిన్న యిక్కడ చెప్పారు.

రుమేనియా విదేశాంగ విధానం ముందు నుండీ ఒకే విధంగా ఉంటూ వస్తోంది నిక్సన్ పర్యటనను విదేశాలతో రుమేనియా సత్సంబంధాలను పెంచుకోవాలని చేస్తున్న ప్రయత్నాల్లో ఒక భాగంగా మాత్రమే పరిగణించాలని ఆర్డెలీనూ అన్నారు.

రుమేనియాకు నిక్సన్ రావటం యిదే ప్రథమ పర్యాయం కాదు. ఇంతకు ముందు కూడ ఒకసారి వచ్చారని ఆయన అన్నారు.

రుమేనియాతో మైత్రీబంధంబడికపై వంత కాలు పెట్టేందుకుగాను రుమేనియాకు రావలసిన సోవియట్ అగ్రనాయకులు తమ పర్యటనను వాయిదా వేసుకుంటున్నారన్న ప్రసక్తికి ఆస్కారంలేదనీ, వారి రాక విషయమై అధికార ప్రకటన వెలువడక పోవటమే అందుకు కారణమనీ, యీ వార్తలన్నీ ఊహాగానాలు మాత్రమేననీ ఆర్డెలీనూ అన్నారు.

సోవియట్ యూనియన్‌తో బాటు పలు సోషలిస్టు దేశాలతో రుమేనియా మైత్రీ ఒడంబడికలు చేసుకుందని రుమేనియా రాయబారి చెప్పారు. సోవియట్ యూనియన్‌తో చేసుకున్న ఒడంబడిక కాల వ్యవధి అయిపోయినప్పటికీ, ఏ ఒక పక్షమైనా తిరస్కరించకపోతే మరో అయిదేళ్ళుఅమల్లో వుంటుందన్న నిబంధన మేరకు అదింకా అమల్లో వుందని రుమేనియా రాయబారి చెప్పారు. వచ్చే అయిదేళ్ళలో రుమేనియా విదేశ వాణిజ్యం 40-45 శాతం పెరుగుతోందనీ ఆ నిష్పత్తిలో భారతదేశంలో కూడా పెరుగుతుందనీ ఆయన చెప్పారు.

గని పరిశ్రమలు, పెట్రోలియం - రసాయనాలు, వ్యవసాయ రంగాలలో భారత - రుమేనియా దేశాలమధ్య సహకారావకాశాలు విశేషంగా ఉన్నాయని ఆయన అన్నారు. సోడా యాష్, ట్రాక్టర్ల ఉత్పత్తి పథకాల అమల్లో భారతదేశానికి రుమేనియా యింతకుముందే సహాయం చేస్తోందని చెప్పారు.

ఆర్డెలీనూ సెలవుపై నిన్న బుకారెస్టుకు బయల్దేరారు.

శాసనసభ పార్టీ నిర్ణయం

(1 వ పేజీ తరువాయి)

దారితీసిన అనేక పరిణామాలను పార్టీ జాగ్రత్తగా పరిశీలించింది

శ్రీ బ్రహ్మానందరెడ్డి పట్ల పార్టీ తన పూర్తి విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తున్నది. ఆయన రాజీనామాను వత్తిడి చేయవలదని కూడా ఈ సమావేశం కోరుతున్నది.

శాసనసభా పార్టీ 6½ గంటలు పాటు సుదీర్ఘ చర్చలు జరిపింది.

మామూలు పరిస్థితులు ఏర్పడటానికి, తదుపరి మెల్లగా తెలంగాణా ప్రాంతీయులకి నాయకత్వం అప్పగించడానికి వీలుగా నాయకుడుగా, ముఖ్యమంత్రిగా శ్రీ బ్రహ్మానందరెడ్డి సేవలు రాష్ట్రానికి లభ్యం కావాలని తెలిపింది.

తెలంగాణా ప్రాంతానికి చెందిన విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తీర్మానాన్ని ప్రవేశపెట్టగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన శ్రీ భాస్కరరావు బలపరిచారు.

సమావేశానంతరం కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ సమావేశంలో ఆమోదించబడిన తీర్మానం తూచ తప్పకుండా అమలు పరచడానికి కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ, తాను ప్రయత్నించగలమని అన్నారు.

నిజలింగప్ప ప్రసంగం

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప సమావేశంలో ప్రసంగిస్తూ ప్రస్తుత ఆందోళనలో స్వార్థపరవర్గాలు క్రియాశీలమైన పాత్ర వహిస్తున్నాయని చెప్పినట్లు భావించబడుతున్నది.

దిగిపోవలసిందిగా బ్రహ్మానందరెడ్డిని అడుగగలము. అది సమస్యను పరిష్కరించగలదా అని ప్రశ్నించారు.

ఆయన యింకా యిలా అన్నారు.

సమస్య చాలా సున్నితమైంది. పరస్పర సహృదయత, విశ్వాసాలతో తీవ్రంగా, ఓపికతో పరిశీలించాల్సిన అవసరం వుంది.

కాంగ్రెస్‌పార్టీ, రాష్ట్రం, దేశ ప్రయోజనాల దృష్ట్యా యీ సమస్యకు పరిష్కార మార్గం కనుగొనడానికి గట్టిగా ప్రయత్నించవలసిందిగా కాంగ్రెస్ శాసనసభ్యులకు విజ్ఞప్తి చేశారు.

బ్రహ్మానందరెడ్డి ఎందుకు రాజీనామా చేయవలసి వచ్చిందీ పరిస్థితులను నిజలింగప్ప వివరిస్తూ పార్లమెంటరీ బోర్డు రాజీనామా విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి, ఆ విషయాన్ని కాంగ్రెస్ శాసనసభా పార్టీయే పరిష్కరించాలని నిర్ణయించిందనీ ఎందుకంటే ఆయన్ని ఎన్నుకొన్నది శాసనసభా పార్టీయే గనుక ఆ విధంగాభిప్రాయపడ్డామని అన్నారు.

దేశంలోని ఉత్తమ ముఖ్యమంత్రులలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ఒకరు అని అన్నారు.

సమస్యను జాగ్రత్తగా నిష్పక్షంగా పరిశీలించి పార్టీ, రాష్ట్ర, దేశ ప్రయోజనాలకు అనువైన నిర్ణయాలు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ కామరాజ్ మాట్లాడుతూ నిజలింగప్ప చెప్పిన అభిప్రాయాలను ధృవీకరించారు. సమస్యను పరిష్కరించడానికి కృషిచేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

పార్టీలో అనుసరించాల్సిన క్రమశిక్షణను గురించి శ్రీ నిజలింగప్ప నొక్కి చెప్పారు.

రాష్ట్రాలను యింకా పునర్విభజించడాన్ని వ్యతిరేకిస్తున్నపార్టీ వైఖరిని ఆయన పునరుద్ఘాటించారు.

ముఖ్యమంత్రి రాజీనామా సమస్యను మిగతా సమస్యలనుంచి విడదీసి పరిశీలించడానికి వీలులేదు ఏ పరిస్థితులలో పార్లమెంటరీబోర్డు రాజీనామాను సమర్పించారో పరిశీలించవలసిఉన్నది. రాష్ట్రాన్ని అధికారశూన్యతతో వదిలివేయడాన్ని ఎవరూ వాంఛించరు అని ఆయన అన్నారు.

ఆందోళనకు స్వార్థపరశక్తులు ఆర్థిక సహాయం చేస్తున్నాయని ఆయన చెప్పారు.

దేశంలో మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ మంచి సాంప్రదాయాన్ని నెలకొల్పింది. అయితే దురదృష్టవశాత్తూ ఆ రాష్ట్రమే కల్లోల స్థితికి వచ్చిందని ఆయన అన్నారు.

రాష్ట్రావతరణ సమయంలో ఉభయ ప్రాంతాల నాయకుల మధ్య కుదిరిన పెద్ద మనుష్యుల ఒప్పందం అమలులో అనేక లొసుగులు జరిగినందుకు ఆయన తన విచారాన్ని వ్యక్తం చేశారు. గత 6 మాసాల కాలంలో అనేక సమస్యలను పరిష్కరించవలసి ఉండవలసింది అని చెప్పారు.

బ్రహ్మానందరెడ్డి వివరణ

అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ తాను రాజీనామాయివ్వడానికిగల పరిస్థితులను వివరించారని తెలుస్తున్నది. తన రాజీనామావల్ల రాష్ట్ర ఐక్యత, సమగ్రత రక్షింపబడితే నిష్క్రమించడానికి సిద్ధంగా వున్నానని తెలిపారు.

పార్టీకి, రాష్ట్రానికి ద్రోహం చేసే పనిగా [illegible] విజ్ఞప్తి చేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి పార్టీ నాయకుడు హోదాలో సమావేశానికి అధ్యక్షత వహించారు. తెలంగాణా సమస్యతో పాటు రాష్ట్రంలోవున్న రాజకీయ పరిస్థితులను వివరించారు.

జనవరి 19 న అఖిలపక్ష ఒప్పందం జరిగిన నాటినుండి తీసుకొన్న వివిధ పరిపాలనా సంబంధమైన చర్యలను వివరించారు.

తెలంగాణా ప్రజల అసంతృప్తిని విద్యార్థులు, కొందరైన రాజకీయనాయకులు అవకాశంగా తీసుకొన్నారని అన్నారు.

రాష్ట్రంలోని సంక్లిష్ట పరిస్థితి పట్ల నిజలింగప్ప ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని అంశాలను పరిశీలించినమీదట రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించేది లేదని కాంగ్రెస్ అధిష్టానవర్గం ఉద్ఘాటించి, నిర్ణయం చేసిందని అన్నారు.

1959 లో జరిగిన సమగ్ర పునర్వ్యవస్థీకరణను ప్రస్తావించారు. ఒక ప్రత్యేక ప్రాంత ప్రజలను సంతృప్తిపరచడానికి తీసుకొనే ఏ తొందరపాటు చర్య అయినా దేశంలోని యితర ప్రాంతాలపై తీవ్రమైన ఫలితాలను కలిగిస్తుందని అన్నారు.

తెలంగాణా ఉద్యమంలో హింసాయుత చర్యలపట్ల ఆయన విచారించారు.

ఈ ఆందోళనకు కొంతమంది స్వార్థపరశక్తులు కారణమని అన్నారు. తెలంగాణా ప్రజలకు న్యాయమైన యిబ్బందులున్నాయని అంగీకరిస్తూ స్వార్థపరుల బెదిరింపులకు లొంగిపోతే దేశంలోని ప్రజాతంత్ర పద్ధతులను తల్లక్రిందులు చేయగలరని అన్నారు.

తాను రాజీనామాచేస్తే ఆందోళన ఆగిపోతుందని కొంతమంది కాంగ్రెసువాదులు అభిప్రాయపడినందున తాను రాజీనామా చేయడానికి సిద్ధమయ్యానని, అయితే అది నెరవేరదని ముఖ్యమంత్రి చెప్పారు.

ఆందోళన విరమిస్తే రాజీనామాకు సిద్ధమే

ఆందోళనను విరమించే పక్షంలో ఇప్పటికీ కూడా తన రాజీనామా విషయమై మరొక ఆలోచనలేదని ఆయన అన్నారు.

రాజీనామాకు దారితీసిన పరిస్థితిని, ఆందోళన పూర్వాపరాలను ఆయన వివరించారు.

ఇతరులకన్నా, కొంతమంది కాంగ్రెసువారే రాజకీయ దురుద్దేశంతో ఆందోళనకు వారి శక్తివంతాలడ్డి సహాయపడ్డారని ఆయన తెలిపారు.

రాష్ట్రఐక్యతను గురించి నొక్కి చెబుతూ, తెలంగాణా వ్యక్తి తగు సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా, సభ నాయకుడిగా ఎన్నికయ్యేటట్లు మనమందరం తప్పనిసరిగా చూడాలి. ఈమార్గంలో మనమంతా ప్రయత్నాలు చేయాలని ఆయన అన్నారు.

తెలంగాణా సమస్యలను ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వం అనేక సమస్యలను ఇంకా పరిష్కరించలేదనీ. సాధ్యమైనంత త్వరలో వాటి పరిష్కారానికి తాను తన శక్తికొలది కృషి చేస్తానని ఆయన హామీ యిచ్చారు.

వాసుదేవరావు

పై ముగ్గురు నాయకులు ప్రసంగించిన అనంతరం తెలంగాణాకు చెందిన శ్రీ వాసుదేవరావు మాట్లాడుతూ ఏ స్థాయిలోనైనా కాంగ్రెసు సభ్యులు పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించడాన్ని సహించరాదని అన్నారు. ముఖ్యమంత్రి రాజీనామాను వ్యతిరేకిస్తూ ఆయన అలాచేస్తే యింకా సంక్షోభానికి దోహదం చేసినట్లు అవుతుందని అన్నారు.

ప్రస్తుత నాయకత్వంలో మార్పు అవసరము లేదని అన్నారు.

శ్రీమతి రోడామిస్త్రీ

శ్రీమతి రోడామిస్త్రీ ప్రసంగిస్తూ ప్రస్తుత నాయకత్వంలో మార్పును వ్యతిరేకించారు.

తెలంగాణా ప్రాంతం వారికి వాగ్దానం చేయబడిన రక్షణలన్నీ అమలుపరచగలమని హామీ యివ్వాలని అన్నారు.

తెలంగాణాకు చెందిన శ్రీ టి. పురుషోత్తమరెడ్డి మాట్లాడుతూ బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన్ని బలపరిచారు. ఆయన ముఖ్యమంత్రిగాకొనసాగడంఅవసరంఅనిఅన్నారు.

చొక్కారావు విమర్శ

తెలంగాణా ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు శ్రీ జె. చొక్కారావు ప్రసంగిస్తూ సమస్యనంతా కాంగ్రెస్‌శాసనసభాపార్టీకి అప్పగించిన కేంద్ర నాయకత్వాన్ని విమర్శించారు. శాసనసభ పార్టీకి సలహా యిచ్చేముందు అధిష్టానవర్గం ముఖ్యమంత్రి రాజీనామా సమస్యను యితర సమస్యలను పరిష్కరించి వుండవలసినదని అన్నారు.

తెలంగాణా ప్రజల ఉద్రేకాలను ఉపశమనం కలిగించడానికి వీలుగా ప్రస్తుత నాయకత్వంలో మార్పు రావాలని అన్నారు. అలాంటి మార్పులు రాకపోతే ప్రతివారూ మాట్లాడుకున్న మానసికమైన మార్పు రాదోదని అన్నారు.

జి. సంజీవరెడ్డి వ్యతిరేకత

ఐ. యస్. టి. యు. సి. నాయకుడు శ్రీ జి. సంజీవరెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకత్వంలో మార్పును వ్యతిరేకించారు. తెలంగాణా ప్రజల సమస్యలను తీర్చడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రగడ కోటయ్య

ఆంధ్రప్రాంత శాసనసభ్యులు శ్రీ ప్రగడ కోటయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా తెలంగాణా ప్రజలుచేసే ఏ ప్రతిపాదననైనా ఆంధ్ర ప్రాంతాలు అంగీకరించగలవని అన్నారు.

తెలంగాణాలోని ఆంధ్రులపై కావాలని దాడి చేస్తున్నట్లు విచారాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ బసిరెడ్డి ప్రసంగం

రాష్ట్ర సమైక్యతా ప్రయోజనం దృష్ట్యా శ్రీ బ్రహ్మానందరెడ్డి పదవి నుంచి వైదొలగటం అత్యవసరమని శ్రీ పి. బసిరెడ్డి అన్నారు.

ఐ.రా.స, న్యూయార్కు, జూలై 7

నేడు పారిస్‌కు వెళ్ళవలసిన ఐ.రా.స. కార్యదర్శి ఉథాంట్ అనారోగ్యం కారణంగా తన ప్రయాణాన్ని రద్దు చేసుకొన్నారు.

పారిస్‌లో ఒకరోజు గడిపి ఉథాంట్ ఎనిమిదిరోజుల పర్యటనకుగాను జెనీవాకు వెళ్ళవలసివుంది. ఉథాంట్ ఆ ప్రయాణం కూడా రద్దు చేసుకోవాలో అక్కర్లేదో డాక్టర్లు నేడు నిర్ణయిస్తారు.

ఉథాంట్ అస్వస్థత అంత తీవ్రమైనది కాకపోయినా, ఆయన న్యూయార్కులోనే వుండి చికిత్స పొందవలసి వుంటుంది.

దక్షిణ వియత్నాం నుండి

ఆస్ట్రేలియా సైన్యాల ఉపసంహరణ

ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ప్రకటన

కాన్‌బెర్రా, జూలై 6

దక్షిణ వియత్నాంనుండి అమెరికా పెద్దయెత్తున తన సైన్యాల ఉపసంహరణను కొనసాగిస్తే, ఆస్ట్రేలియా సైన్యాలను కూడా ఉపసంహరించే విషయం పరిశీలించాల్సి వుంటుందని ఆస్ట్రేలియా ప్రధానమంత్రి జాన్ గార్టన్ నేడు చెప్పారు.

అయితే, యీ సమస్య క్రిస్మస్‌కుముందు ఎదురౌతుందని తాను భావించడంలేదని టెలివిజన్ ఇంటర్వ్యూలో గార్టన్ మాట్లాడుతూ చెప్పారు.

వియత్నాంలోవున్న 8000 మంది ఆస్ట్రేలియా సైనికులలో కొంతమందిని తగ్గించడం సాధ్యంకాదని ఆయన అన్నారు.

మూడు బెటాలియన్లకు ఆస్ట్రేలియా సైనిక దళం పరిమితం చేయబడి వుందనీ, టాంకులు, ఫిరంగులు దళానికి సమకూర్చబడి వున్నాయనీ. అట్టి స్థితిలో యీ దళంలోని కొందరిని తగ్గించడంవల్ల సైనిక దళం శక్తి తగ్గిపోయి, అక్కడ మిగిలివున్న సైనికులకు ప్రమాదం హెచ్చుతుందని ఆయన అన్నారు.

ఈ సమస్యే ఎదురైతే, దక్షిణ వియత్నాంలో ఆస్ట్రేలియా సైన్యాన్ని ఉంచాలా లేదా అన్నదే సమస్యకాని, దాన్ని తగ్గించే సమస్య లేదని ఆయన అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టులో

రిట్రెంచ్‌మెంట్ వ్యతిరేకంగా దళాలవారీ నిరశన దీక్షలు

వెయ్యిమంది కార్మికుల తొలగింపుకు అధికారుల కుట్ర

శ్రీశైలం, జూలై 7

శ్రీశైలం ప్రాజెక్టులో వెయ్యిమంది కార్మికులను రిట్రెంచ్‌మెంట్ చేయటానికి నిరసనగా రేపటినుండి యిక్కడ దళాలవారీ నిరాహారదీక్ష జరుగుతుంది.

ఈవిషయాన్ని నేడొక ప్రకటనలో ఎ. ఐ. టి. యు. సి. అనుబంధయూనియన్ అయిన శ్రీశైలం ప్రాజెక్టు ఎంప్లాయీస్ అండ్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ చెంచయ్య తెలియచేశారు.

గతంలో శ్రీశైలంప్రాజెక్టు చీఫ్ ఇచ్చిన వాగ్దానానికి విరుద్ధంగా అధికారులు రిట్రెంచ్‌మెంట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని శ్రీ చెంచయ్య తెలియచేశారు.

శాసన సభ్యులు శ్రీ పూల సుబ్బయ్య, శ్రీ మోటూరి హనుమంతరావులు చీఫ్ ఇంజనీర్‌తో జూన్ 22 వ తేదీన జరిపిన సంప్రతింపుల సందర్భంగా 500 మంది కార్మికులను మించి తొలగించటం జరగదని తెలియచేశారు. తొలగించిన వారిలో 200 మందిని పోచంపాడు ప్రాజెక్టుకు పంపిస్తామని, 100 మందిని యితర పనులలో నియమిస్తామని. మిగతా 200 మందిని ఏదో పనిలో నియమిస్తామని తెలియజేశారు.

అయితే ప్రస్తుతం ప్రాజెక్టు అధికారులు తద్విరుద్ధంగా ప్రయత్నిస్తున్నారు. మొత్తం 1000మందిని రిట్రెంచ్‌మెంట్ చేసేందుకు ప్రాజెక్టులో పథకాలన్నీ పూర్తిచేశారు. రిట్రెంచ్‌మెంట్ కార్యక్రమం రేపటి నుండి ప్రారంభమవుతుంది.

అందుకు వ్యతిరేకంగా రిట్రెంచిమెంటును ప్రతిఘటించేందుకు కార్మికులు సిద్ధపడారు. రేపటి నుండి దళలవారీ నిరాహార దీక్షలు సాగించుటకు కూడ నిర్ణయించారు. ఈవిధంగా కూడ అధికారులు లొంగనట్లయితే ప్రత్యామ్నాయ పోరాట కార్యక్రమాన్ని రూపొందించి ప్రతిఘటించుటకు కార్మికులు పూనుకోగలరని శ్రీ చెంచయ్య హెచ్చరించారు.

గత సంవత్సరం యిదే విధంగా రిట్రెంచ్‌మెంట్ చేయబూనుకుంటే ఎంప్లాయీస్ అండ్ మజ్దూర్ యూనియన్ తీవ్రంగా పోరాడి 6 మాసాలు సర్వీసుగలవారందరిని నిలుపు చేయుటం జరిగింది. దానిని ఒక సంవత్సరం పాటయినా అమలు జరిపితే అందరికి గౌరవంగా వుంటుంది. ప్రతి సంవత్సరం అధికారులు తమకు తోచిన విధంగా ప్రవర్తించటం ఆత్మవంచన కాగలదు. రాష్ట్రంలో వున్న పరిస్థితుల దృష్ట్యా ఏ ఒక్క కార్మికుడిని తొలగించరాదని మరొక మారు విజ్ఞప్తి చేస్తున్నాం.

ఈన్యాయమైన, సమంజసమైనకోర్కెను బలపరచవలసిందిగా కార్మిక వర్గ శ్రేయోభిలాషులను, ప్రజాతంత్రవాదులను, ప్రజాప్రతినిధులను యింకా యితర అభ్యుదయ కాముకులను యూనియన్ విజ్ఞప్తి చేసింది.

నిరాహారదీక్ష కార్యక్రమం

8-7-69 తేదీన హనుమన్ నాయకత్వాన 9 మంది సభ్యులదళం 24 గంటల నిరాహార దీక్ష 9-7-69 శ్రీ యం. కరుణాకర్ నాయకత్వాన 9 మంది 10-7-69 న శ్రీ నరసింహులు నాయకత్వాన 9 మంది 11-7-69 శ్రీ చిరంజీవిరాజు నాయకత్వాన 9 మంది నిరాహారదీక్షలు జరుపుతారు.

హైదరాబాద్, జూలై 7

ప్రత్యేక తెలంగాణాను బలపరుస్తూ నగర మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాల్గవ తరగతి సిబ్బందితోసహా 2500 మంది ఎన్.జి.ఓలు నేటి నుంచి సమ్మె చేస్తున్నారు, ఈ సమ్మె 7 రోజులపాటు జరుగుతుంది.


జామా రబ్
శక్తివంతమైనది + ధర తక్కువైనది
ఒకటే ఉపయోగించండి
జామా-ఆయిల్-రబ్-ఇన్‌హేలర్
తలనొప్పి, జలుబు
బాధ వగైరాలకు
ఆర్. బాక్స్ 515, మద్రాసు-3
బా. బాక్స్ 16460, బొంబాయి-16

నోటీసు

నా క్లయింటు నరసరావుపేట తాలూకా సంతమాగులూరు గ్రామ కాపురస్తులు బిళ్ళ పిచ్చయ్య, పాపయ్యగారలు మైనర్లు యినందున గార్డియన్ తల్లి అప్పమ్మవల్ల సమాచారము పొంది యిందుమూలముగా ఎల్లరకు తెలియ చేయునదేమనగా వరదు మైనర్ల తండ్రియైన కోటయ్య యిప్పటికి షుమారు రెండు సంవత్సరములనుండి మన స్థిమితములేక వ్యవహరించుచున్నాడనిన్నీ, కాన ఆయనవల్ల ఎవరు ఎలాంటి వస్తావేజాలు పొందుటగాని, అప్పులు పెట్టి నోట్లు వ్రాయించుకొనుటగాని చేయ కూడదనియు. అట్లు చేసిన చో నా క్లయింటుల కుటుంబ [illegible] లను బైండుచేయవనియు, లా ప్రకారము చెల్లనేరదనియూ తెల్పడమైనది.

ఇట్లు,
జి. కోటేశ్వరరావు,
అడ్వొకేటు, నరసరావుపేట.
ది 26-6-69.

ఆంధ్ర యూనివర్శిటీ నోటిఫికేషన్

ఇందుమూలముగా ప్రజలకు తెలియజేయునదేమనగా మెట్రిక్యులేషన్ స్థాయిని 10 వ తరగతి స్థాయికి సమానముగా చేయుటకుగాను మార్చి — ఏప్రిల్ 1970 లో జరుగు మెట్రిక్యులేషన్ పరీక్షనుంచి, సదరు మెట్రిక్యులేషన్ పరీక్షల సిలబస్ (పాఠ్యాంశములు) సవరించుటకు ఒక నిర్ణయము తీసుకొనబడినది. సిలబస్ యొక్క వివరములు, సన్నిహిత వర్గ రాటల రాష్ట్రంలో గల మూడు విశ్వవిద్యాలయముల సంయుక్త సంఘముచే పరిశీలింపబడి త్వరలో ప్రకటించబడును.

ఇంతవరకు మెట్రిక్యులేషన్ పరీక్షకుగాను సరఫరా చేసిన ఎగ్జంప్షన్ దరఖాస్తు ఫారములు 1970 మార్చి పరీక్షకు ఎగ్జంప్షన్ యిచ్చుటకు అంగీకరించబడవు. అభ్యర్థులందరు ఎగ్జంప్షను కోసము సవరించిన ఫారములోనే దరఖాస్తు చేయవలెను. వీటిని 1969 ఆగస్టు 1వ తేదీకి తర్వాత ఈ ఆఫీసువారు సరఫరా చేయుదురు. ఈ ఫారములు కావలసిన అభ్యర్థులు వ్యక్తిగతంగా స్వంత చిరునామా గల స్టాంపులు అంటించిన కవరును జతపర్చిన దరఖాస్తులను పంపవలెను.

ఈ పునర్వ్యవస్థీకరణ వలన ఎగ్జంప్షన్ ఫీజు చెల్లించుటకును, మార్చి-ఏప్రిల్ 1970 పరీక్షకు దరఖాస్తులు దాఖలా చేయుటకు గడువు తేదీ 1 ఆగస్టు, 1969 నుంచి 1 సెప్టెంబరు 1969 వరకు పొడిగించబడినది.

సోవియట్ యూనియన్ గురించిన విశేషాలు తెలిపే గ్రంథాలు

1.	రష్యన్ స్వభావము	-అలెక్సేయ్ తోల్‌స్తోయ్	0-20
2.	సోవియట్ విద్యాలయాలు - బోధనా సమస్యలు	-మకరెంకో	3-00
3.	లెనిన్ గురించి ఆత్మబంధువుల స్మృతులు		1-80
4.	మధ్యఆసియాలో సోషలిజం	-రోసల్యాకోవ్	1-00
5.	నా స్మృతిపథంలో లెనిన్	-క్లారాజెట్కిన్	1-00
6.	సోషలిజం.- వర్తమానం - భవిష్యత్తు -	-మొమొజాన్	0-20
7.	హిస్సార్ లోయ	-లుక్నిట్‌స్కీ	0-35

★

పోస్టేజి అదనం
ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
ఏలూరురోడ్, విజయవాడ-2.

విశాలాంధ్ర బుక్ హౌస్,
సుల్తాన్‌బజారు, హైద్రాబాద్.

ADMARK

రేడియో

బుధవారం జూలై 9
శక 1891 ★ ఆషాఢ 18

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని; . ముకుంద మాల; 6.40 ఆం. వా; 6.45 సూక్తి ముక్తావళి; 6.50 పొలం పనులు; 7.00 తె. వా; 7.15 హైదరాబాదు వలె; 7.45 హిందీసారం; 8.00 హిం. వా; 8.15 ఆం. వా; 8.30 హైదరాబాద్ వలె; 9.00 ప్రసార సమాప్తి.

11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 మహిళా సమాజం: 1.30 ఆం. వా; 1.40 పసిడి పంటలు: 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 పద్మా సౌమ్యనారాయణన్: 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా: 6.15 వాద్యబృందం: 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం: 6.30 మధువన్ - హిందీలో కార్యక్రమం: 6.45 వెలుగుబాట: 7.00 తె. వా: 7.15 పంట సీమలు: 7.45 నాటిక: 8.15 చిత్ర తరంగిణి: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 లయ విన్యాసం: 9.30 జాతీయ కార్యక్రమం: 9.45 లలితసంగీతం: 10.00 పద్మా సౌమ్యనారాయణన్: 10.30 ఆం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)

ఉదయం: 6.30 వందేమాతరం: 6.35 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 నాసా విన్యాసం - వీణ; 7.45 సంకీర్తనం: 7.55 సూక్తిముక్తావళి: 8.00 హిం. వా: 8.15 ఆం. వా; 8.30 డి. సీతాలక్ష్మి: 9.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

11.45 ఉన్నత పాఠశాలలకు విజ్ఞానశాస్త్ర పాఠము 10 వ తరగతికి; 12.05 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 మహిళాసమాజం: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణసూచన, 2.00 సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు: 6.00 ఆం. వా; 6.05 ప్రాంతీయ వార్తలు: 6.15 ఉర్దూలో కార్యక్రమం: (హైదరాబాద్, కడపలు మాత్రమే): 6.25 వ్యవసాయదారులకు; 6.30 గ్రామసీమలు; 7.00 తె. వా: 7.15 వెలుగుబాట: 7.30 చిత్రసీమ: 7.45 ఇంటకొచ్చిన ఒంటివాడు - నాటిక; 8.15 డి. సీతాలక్ష్మి; 8.45 ఆంధ్ర రత్న దుగ్గిరాల - ప్రసంగం; 8.45 హిం. వా: (కడప, విశాఖపట్టణాలు మాత్రమే): 9.00 ఆం. వా: 9.15 నడుస్తున్న చరిత్ర; 9.30 జాతీయ కార్యక్రమం: 9.45 లలిత సంగీతం - యన్. త్రిపురసుందరి: 10.30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

వియత్నాం విప్లవ ప్రభుత్వ గుర్తింపుకై ఉద్యమం

న్యూఢిల్లీ, జూలై 7

దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటన ఏర్పాటుచేసిన తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని భారతప్రభుత్వం సత్వరం గుర్తించాలని డిమాండ్ చేస్తూ జూలై 20 వ తేదీన దేశవ్యాపితంగా ఒక ఉద్యమం నిర్వహించాలని అఖిల భారత యువజనసమాఖ్య, విద్యార్థి ఫెడరేషన్లు నిర్ణయించాయి.

జూన్ నెలారంభంలో దక్షిణవియత్నాం విప్లవ ప్రభుత్వం ఏర్పడింది.

జూలై 20 వ తేదీ ఈ ఉద్యమంలో ఒక భాగంగా దక్షిణవియత్నాం యువకులకు సాయంగా నిధి వసూలుచేస్తారు.

విముక్తి యోధులకు బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో రక్తం సేకరిస్తారు.

కడప

333.3 మీ. (900 కిలో సై.)
సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు
శనివారములు మాత్రము
సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా॥5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద్ (బి)

283 మీ. (1060 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం: 6.40 ఆం. వా: 6.45 సుగం సంగీత్: 7.00 శాస్త్రీయ సంగీత్: 7.30 సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 చిత్రపట్ సే: 2.10 ఉ. వా: 2.20 సుగం సంగీత్ 2.30 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ): 2.50 సుగం సంగీత్; 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 కన్నడ కార్యక్రమం: 8.30 సుగం సంగీత్: 8.45 హిం. వా; 9.00 చిత్రపట్ సే: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.00 శాస్త్రీయ సంగీత్: 10.30 జన గణ మన సమాప్తి.

మద్రాసు - (బి)

211.13 మీ . (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళ ధ్వని: 7.00 తె. వా: 7.15 సంగీతమంజరి - నాగూర్ ఇ. ఎమ్ హనీఫా 7.30 పామాలై - ఎస్. బాలమురళీకృష్ణ: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 ప్రసార సమాప్తి.

(211.3 (మీ 1420 కి. సై)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్యసంగీతం: 1.30 ఆం. వా: 1.40 వాద్యగోష్ఠి: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై)

సాయంత్రం: 5 30 పాశ్చాత్యసంగీతం: 6.05 ప్రాంతీయ తెలుగులో 6.30 'తారా బలం' - నాటిక: 7.00 తె. వా: 7.15 పి. ఎస్. రామారావు: 8.00 చిత్రగానం: 8.15 సంగీత మంజరి: 8.30 మెల్లిసై: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 జాతీయ కార్యక్రమం: 9.45 వాద్య సంగీతం: 10.00 పాశ్చాత్య సంగీతం: 10.30 ఆం. వా: 10.35 వాతావరణసూచన జనగణమన. ప్రసారసమాప్తి.

న్యూఢిల్లీ లేఖ

ముఠా తగాదాల్లో మునిగి తేలుతున్న కాంగ్రెస్ అగ్రనాయకులు

న్యూఢిల్లీ, జూలై 7

అత్యంత నిరాశావహమైన వాతావరణంలో వచ్చేవారం బెంగుళూరులో ఏ. ఐ. సి. సి. జరగబోతున్నది. జాతీయస్థాయిలో ప్రజలందరి దృష్టిని ఆకర్షించిన ప్రధాన సమస్యల విషయంలో సైతం కాంగ్రెస్ నాయకత్వ వైఖరి అత్యంత అధ్వాన్నంగా వుంది. తెలంగాణా సమస్య విషయంలో ఇది అతి స్పష్టంగా రుజువయింది.

ముఠా తగాదాల్లో కొట్టు మిట్టాడుతున్న కాంగ్రెస్ అగ్రనాయకులు, ఏ సమస్యనైనా ముఠా ప్రయోజనాల దృష్టితోనే చూస్తున్నారు. రాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనే విషయం సహజంగా అత్యంత ప్రధాన పాత్ర వహించింది.

అందువల్ల ఏ పనిచేస్తే, దాని ప్రభావం రాష్ట్రపతి ఎన్నికపై ఎలా పడుతుందనే కోణంనుంచి తప్ప మరోరకంగా కాంగ్రెస్ నాయకత్వం ఆలోచించలేకపోతున్నది.

ఈ పూర్వరంగంలో తెలంగాణా సమస్యను పరిష్కరించటంలో కాంగ్రెస్ నాయకత్వం ఘోరంగా విఫలం అయింది. ఆర్థికాభివృద్ధికి వ్యూహం, పార్టీ నిర్మాణం గురించి ప్రధానంగా బెంగుళూరు ఏ. ఐ. సి. సి. లో చర్చ జరుగుతుందని అంటున్నా, అటువంటి అవకాశం వుండదని నిజలింగప్ప ప్రకటనలు తెలుపుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల సంక్షేమం. పశు సంక్షేమం గురించి ప్రధానంగా చర్చ జరుగుతుందని కాంగ్రెస్ అధ్యక్షులు అంటున్నారు.

రాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థి నియామకం సమస్యను దృష్టిలో వుంచుకొని ప్రధాని ఇందిరాగాంధి కంటె తనదె పైచేయిగా వుంచుకోటానికి సిండికేటు సకల విధాల ప్రయత్నిస్తున్నది. రాష్ట్రపతి పదవికి అభ్యర్థి నియామకం విషయాన్ని ప్రధానంగా పార్లమెంటరీ బోర్డుకు పరిమితంచేసి, ఇందిరాగాంధిని ఏకాకిని చేయాలని వారి యత్నం.

కాని ఈ ప్రయత్నం ఎంతవరకు నెరవేరుతుందో అనుమానమే. ఒకదశలో సిండికేటు తన లక్ష్యాన్ని సాధించినట్లే కనిపించింది. కాని వెంటనే సిండికేటు బలహీనత బయటపడింది.

ఇందిరాగాంధి వ్యతిరేకతే సిండికేటులోని ముఖ్యులందరినీ ఐక్యం చేసే ప్రధానమైన శక్తి. అందువల్ల ప్రతిపక్షాలకు, అలాగే కాంగ్రెసులోని హెచ్చుమందికిఆమోదయోగ్యమయిన వ్యక్తిని ఇందిరాగాంధి రాష్ట్రపతి పదవికి సూచించితే సిండికేటు కాదని నిలబడగల్గే దమ్ములేదు.

ప్రధాని గనుక జగ్‌జీవన్‌రామ్ పేరును రాష్ట్రపతి పదవికి సూచించితే కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డులో సిండికేటుకు మెజారిటీ మిగలదు.

ఒకదశలో సిండికేటు ఇందిరాగాంధి మీద సాంకేతిక పరమైన విజయం సాధించినా తన ఎదురైన సమస్యలను పరిష్కరించేశక్తి కాంగ్రెస్ అగ్రనాయకత్వానికిలేదని స్పష్టమే.

తెలంగాణా విషయంలో ఇది స్పష్టమయినది. రాష్ట్రపతి ఎన్నికను దృష్టిలో పెట్టుకునే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో సిండికేటు ఒక ఒప్పందానికి వచ్చింది. ఫలితంగా తెలంగాణా సమస్యకు పరిష్కారం సూచించటంలో విఫలం అయింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజీనామా యివ్వరని నిజలింగప్ప ప్రకటించటం, ఆ తర్వాత బ్రహ్మానందరెడ్డి రాజీనామా ప్రకటనను హర్షించటం - ఇవన్నీ కాంగ్రెస్ నాయకుల దూరదృష్టిలేమిని సూచించుతున్నాయి.

ఇందిరాగాంధి రెండురోజుల్లో వస్తుందనగా జూలై 1 వ తేదీన పార్లమెంటరీ బోర్డు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేయటం కూడా దీనినే సూచించుతుంది.

ఏది ఏమైనా, తమముఠా రాజకీయాలకు అతీతంగా తెలంగాణా సమస్యను పరిశీలించక పోతే, దాని పరిష్కారం అసాధ్యం.

భాషా సమస్యపై పార్లమెంటుకు విజ్ఞాపనపత్రం

యస్. యస్. పి నిర్ణయం

మద్రాసు, జూలై 5

ఇంగ్లీషు, హిందీలతోపాటు అన్నిజాతీయ భాషలను వాడాలని కోరుతూ ఒక పెద్ద విజ్ఞాపనపత్రాన్ని యస్. యస్. పి. పార్లమెంటుకు సమర్పించబోతున్నదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ (యం. పి.) నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు.

10 లక్షల సంతకాలను సేకరించాలని తమ పార్టీ నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. ఈ పథకానికి తమిళనాడుపార్టీ కూడా కృషి చేస్తుందని ఆయన చెప్పారు.

పార్లమెంటులో హిందీ, ఇంగ్లీషులో తప్ప మిగతా భాషల్లో ప్రసంగాలు చేసేందుకు వీలు లేదని ఆయన చెప్పారు. ప్రజాస్వామ్యవ్యవస్థలో జాతీయ భాషలకు స్థానం లేకపోవటం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. పార్లమెంటులోని 25 మంది డి. యం. కె. సభ్యులలో 4 లేదా ఐదుగురు ఇంగ్లీషులో మాట్లాడగలరని ఆయన చెప్పారు. పార్లమెంటు కార్యక్రమాలను అనుసరించా మిగతావారు తమ భావాలను వ్యక్తంచేయలేక పోతున్నారని ఆయన అన్నారు.

తమిళనాడు సభ్యులను తమిళంలో మాట్లాడనీ తమ పార్టీ కోరుతున్నదని చెప్పారు.

కాంగ్రెసేతర పార్టీలన్నీ కలిసి రాష్ట్రపతి పదవికి ఒక అభ్యర్థిని నిలబెట్టేందుకు తమ పార్టీ కృషి చేస్తుందని ఆయన చెప్పారు.

శ్రీ జయప్రకాష్ అభ్యర్థిగా అంగీకరించారని ఆయన చెప్పారు. డి. యం. కె. పార్టీ సహకారాన్ని కూడా తాము కోరామని ఆయన చెప్పారు.

అన్నిపార్టీల సహకారం పొందితే ఒక కాంగ్రెసు అభ్యర్థిని ఆయన అంగీకరించేది లేదని ఆయన స్పష్టంచేశారు.

కేరళ ప్రభుత్వ మాయను ఆక్రమించుకొనేలాగ తమ పార్టీ ఉద్యమం నడుపుతుందని ఆయన చెప్పారు. మైసూరులోని షిమోగా కేరళలోని మలబార్లలో అలాంటి భూములున్నాయని ఆయన చెప్పారు.

నక్సలైటు పద్ధతులతో పనిలేకుండా యీ దేశంలో భూమిలేని పేదల సమస్యలు పరిష్కరించవచ్చునని ఆయన అన్నారు.

శ్రీ ఫెర్నాండెజ్ నేటి మధ్యాహ్నం కలకత్తా వెళ్ళారు.

సోవియట్ అధికారులతో టి.ఎన్. కౌల్ చర్చలు

మాస్కో, జూలై 6

భారత విదేశాంగ కార్యదర్శి టి. ఎన్. కౌల్ నేడిక్కడ సోవియట్ డిప్యూటీ విదేశాంగ మంత్రితో "పరస్పర ఆసక్తి దాయకమైన" విషయాలపై సుదీర్ఘచర్చలు జరిపారు.

సోవియట్ విదేశాంగ కార్యాలయంలోని ఉన్నతాధికారులతో కౌల్ జరిపిన సంభాషణల్లో కౌల్‌తో పాటు భారత రాయబారి డి. పి. దార్, విదేశాంగ శాఖ సహాయ కార్యదర్శి ఆర్. జైపాల్ వున్నారు.

వారు చర్చించిన వివరాలు వెల్లడికాలేదు. అయితే భారత్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌ల ప్రాంతీయ సహకారం గురించిన సోవియట్ ప్రతిపాదన, అలాగే బ్రెజ్నేవ్ ప్రతిపాదించిన ఆసియా దేశాల సమిష్టి భద్రతా విషయాలను వారు చర్చించినట్లు భావింపబడుతున్నది.

బెల్గ్రేడ్‌లో జరిగే అలీనదేశాల సంప్రదింపుల సమావేశంలో పాల్గొనేందుకు వెళుతూ భారత ప్రతినిధులు మాస్కోలో ఆగి ఈ సంభాషణలు జరిపారు. వారు రేపు బెల్గ్రేడ్ బయలుదేరుతారు. వారు మరోసారి సోవియట్ అధికారులతో చర్చలు జరుపగలరని భావింపబడుతున్నది.

ఇజ్రాయిల్ యుద్ధ విమానం కూల్చివేత

కైరో, జూలై 6

నేటి ఉదయం సూయజ్ పై జరిగిన విమాన పోరాటంలో ఇజ్రాయిల్ మిరేజ్ యుద్ధ విమానాన్ని కూల్చివేశామని ఈజిప్టు సైనిక ప్రతినిధి ప్రకటించారు.

సినాయ్ లోతట్టు ప్రాంతంలోని శత్రుస్థావరాలపైకి ఈజిప్టు విమానాలు గూఢచారి కార్యక్రమంపై వెళ్లాయని, వాటికి ఇజ్రాయిల్ విమానాలు అడ్డు తగిలాయని ఆ ప్రతినిధి చెప్పారు.

సూయజ్ అఖాతంలో జాఫరాను మూడు మైళ్ళ తూర్పున ఇజ్రాయిల్ విమానం కూల్చి వేయబడిందని, ఆ విమానచోదకుడు పారాచ్యూట్ ద్వారా దూకివేయడం చూశామని ఆయన చెప్పారు.

ఈజిప్టు విమానాలన్నీ సురక్షితంగా తమ స్థావరాలకు తిరిగి వచ్చాయి.

సూయజ్‌కాల్వ రంగంలో మామూలుగా సంచరిస్తున్న ఇజ్రాయిల్ విమానాలపై ఈజిప్టు విమాన విధ్వంసక దళాలు కాల్పులు జరిపాయని ఇజ్రాయిల్ సైనిక ప్రతినిధి చెప్పారు.

ఇజ్రాయిల్ విమానాలన్నీ స్థావరాలకు చేరాయని చెప్పారు.

నలుగురు ఇజ్రాయిల్ గూఢచారుల అరెస్టు

ఈజిప్టు గూఢచారిశాఖచే

కైరో, జూలై 6

ఇజ్రాయిల్‌కు దొంగచాటుగా పనిచేస్తున్న 4 గురు గూఢచారులను ఈజిప్టు గూఢచారిశాఖ నేడిక్కడ అరెస్టు చేసినట్లు నేడిక్కడ ప్రకటించబడింది.

గత డిసెంబరునుండి వారికోసం గాలింపు జరుగుతున్నది. ఇందులో ఇద్దరు పశ్చిమ జర్మనీ జాతీయులు, ఇద్దరు ఈజిప్టు జాతీయులు వున్నారని. గూఢచారి శాఖకు చెందిన ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈజిప్టు దుస్తుల్లోవున్న పశ్చిమ జర్మనీ వ్యాపారి ఇజ్రాయిల్‌కు సమాచారాలు అందించి వెనుకున్నాడని అతని పేరు భాగద్ యూసఫ్ హుసైన్ అని ఆ ప్రతినిధి పత్రికల వారికి చెప్పారు.

ఈజిప్టులో యితర గూఢచారులను నియమించేందుకు కుట్ర పన్నుతున్నాడని ఆయనపై ఆరోపణ చేయబడింది. ఈజిప్టుకు చెందిన మిలిటరీ డాక్యుమెంట్లను తన నౌకరుని ద్వారా హుసైన్ సంపాదించగలిగాడని ఆ ప్రతినిధి చెప్పారు.

అన్ని భాషలకు కలిపి ఒకే లిపి

కాశ్మీర్ గవర్నర్ శ్రీ సాహి ఉద్బోధ

శ్రీనగర్, జూలై 6

ఉత్తరభారతంలోని అన్ని భాషలకు కలిపి ఒకే లిపిని ఏర్పాటుచేయాలని జమ్మూ కాశ్మీర్ గవర్నర్ శ్రీ భగవాన్‌సాహి నేడు అభ్యర్థించారు.

ఈ విధానంవల్ల అన్ని భాషలలోని సాహిత్యాన్ని అభివృద్ధి చేయడానికి ఆస్కారముంటుందని ఆయన చెప్పారు.

బెంగాల్ సాహిత్యం 44 వ వార్షిక సమావేశాలను ప్రారంభిస్తూ శ్రీ సాహి ఒకేలిపిని ప్రవేశపెట్టడం మంచిదేకాని అది నిర్బంధంగా చేయడం అవసరణీయముకాదు వాంఛనీయంకాదు అని అన్నారు.

సాంస్కృతిక సమైక్యతను గురించి చెబుతూ వివిధ భాషల రచయితల భావాలు ఉద్దేశాల మధ్య క్రమక్రమేణా మార్పిడి రావాలని ఇది గుర్తించవలసిన విషయమని ఆయన అన్నారు.

బెంగాల్, కాశ్మీర్ రచయితల మధ్య పురాతన సంబంధాలను పునరుద్ధరించాలని శ్రీ సాహి చెప్పారు

నేపాల్లో చైనా రాయబారి నియామకం

ఖాట్మండ్, జూలై 7

వాంగ్ శ్వేను నేపాల్‌లో తన కొత్త రాయబారిగా చైనా నియమించింది.

చైనా సాంస్కృతిక విప్లవం హడావిడిలో నేపాల్లోని చైనా దౌత్య వర్గం స్వదేశానికి తిరిగి వెళ్ళిపోయిన తర్వాత గత రెండేళ్లుగా నేపాల్లోని చైనా రాయబార కార్యాలయం ఖాళీగా వుండిపోయింది.

చైనా సాంస్కృతిక విప్లవం దరిమిలా వివిధదేశాల్లో ఖాళీగావున్న రాయబార కార్యాలయాలను తిరిగి ప్రారంభించే కార్యక్రమంలో ఒక భాగంగానే నేపాల్లో రాయబార కార్యాలయ పునరుద్ధరణ జరిగినట్లు భావింపబడుతోంది.

నేడే చూడండి!
[illegible] సమర్పించు
హమ్‌సాయ
ఈస్ట్‌మన్ కలర్



ఎక్కడ
లైఫ్‌బాయ్
వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్ తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యవంతమైన
హాయి గొలుపుతుంది. లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన సబ్బులో
ఉండ వలసిన అన్ని గుణములే గాక ఇంకా
ఎన్నియో వున్నవని మీరు తెలిసికొందురు.

లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగి వేస్తుంది
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి.

లైసెన్సింగ్ వ్యవహారాల్లో బిర్లాల కుంభకోణం

సమగ్రదర్యాప్తుకు ఆధారాలు: దత్తు కమిటీ అభిప్రాయం

(ఐ. పి. ఎ. విలేకరి)

న్యూఢిల్లీ, జూలై 7

బిర్లా సంస్థలపై కాంగ్రెస్‌పార్లమెంటు సభ్యుడు శ్రీచంద్రశేఖర్ చేసిన ఆరోపణలపై ప్రత్యేక కమిషన్ ఆధ్వర్యానసమగ్ర దర్యాప్తుకు కావలసిన ప్రాథమిక సాక్ష్యాధారాలు వున్నాయని కేంద్రప్రభుత్వం నియమించిన దత్తు కమిటీ అభిప్రాయపడింది.

కేంద్రప్రభుత్వంనుంచి లైసెన్సులు పొందటంలో బిర్లా సంస్థలు తమ పలుకుబడిని ఉపయోగించి, అక్రమపద్ధతులద్వారా ఎలా లాభం పొందిందీ పరిశీలించటానికి ఈ కమిటీని కేంద్రప్రభుత్వం నియమించింది. చంద్రశేఖర్ చేసిన ఆరోపణలను ప్రత్యేకంగా పరిశీలించి, సమగ్రదర్యాప్తుకు ప్రాథమిక సాక్ష్యాధారాలు కలవో లేవో పేర్కొనవలసిందిగా ప్రభుత్వం ఈకమిటీని కోరింది.

చంద్రశేఖర్ ఆరోపణలను గురించి పరిశీలించిన దత్త కమిటీ సమగ్ర దర్యాప్తుకు కావలసిన ఆధారాలున్నాయని పేర్కొన్నది.

పి. యస్. పి. వైఖరిలో మార్పు

సంయుక్త కార్యదర్శి ఖండన

భోపాల్, జూలై 7

జనసంఘం, స్వతంత్రపార్టీ లతోనూ. పి. యస్. పి. స్వతంత్రపార్టీ బి. కె. డి. ల మధ్య జరుగుతున్న చర్చలవల్ల ప్రజాసోషలిస్టు పార్టీ తన వైఖరి మార్చుకున్నదని వచ్చిన వార్తలను పి. యస్. పి. సంయుక్త కార్యదర్శి శ్రీ సురేంద్రమోహన్ ఖండించారు.

జనసంఘం అధ్యక్షుడు శ్రీ వాజపేయి చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆయన పై విధంగా ప్రకటించారు.

పి. యస్. పి. నాయకులు. బి. కె. డి. నాయకులు జూలై 12న న్యూఢిల్లీలో చర్చలు కొనసాగించ గలరని తెలియచేశారు. ప్రజాస్వామిక మంచు. సోషలిజంలో నమ్మకమున్న పార్టీలు విలీనీకరణ చెందాలన్న పి.యస్.పి. విధానాల ప్రకారం యీ చర్చలు కొనసాగగలవన్నారు.

పలుచోట్ల రైళ్ళ అటకాయింపు

హైదరాబాదు, జూలై 6

నేడు తెలంగాణా ఆందోళనకారులు రైలుపట్టాలపై బండలు పెట్టడం, రైళ్ళ అటకాయింపు జరపటం. ఫిష్‌ప్లేట్లు తొలగించటంతో సికింద్రాబాద్ డివిజన్‌లో కొన్ని రైళ్ళ రాకపోకలు ఆలస్యమయాయి.

రఘునాధపల్లి వద్ద ఆందోళనకారులు రైలు పట్టాలపై బైఠాయింపు జరపటంతో, ఒక పాసెంజరు రైలు 51 నిమిషాలు నిలిచిపోయింది. వారిని స్థానిక పోలీసులు చెదరగొట్టారు.

వరంగల్-కాజీపేట స్టేషనుమధ్య ఒక బ్రిడ్జిమీద స్లీపర్లకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు.

రైలు మార్గంపై పెద్దపెద్ద బండలు పెట్టడంతో. సికింద్రాబాదు - నిజామాబాదు సెక్షన్‌లో మరొక పాసింజరు రైలు ఆలస్యంగా వెళ్ళింది.

సికింద్రాబాద్ - వాడీసెక్షన్‌లోని వికారాబాద్ స్టేషన్‌లో సుమారు 150 మంది విద్యార్థులు ప్రవేశించి. 15 నిమిషాలసేపు రైలును నిలిపివేశారు.

బోలారం - మేడ్చల్ స్టేషన్ల మధ్య పట్టాలకిరువైపుల [illegible] ఫిష్‌ప్లేట్లు, బోల్టులు, రైలు బాయింట్లు తొలగించివేశారు. ఫలితంగా అజంతా ఎక్స్‌ప్రెస్ 61 నిమిషాలు నిలిచిపోగా, స్థానిక ట్రైన్‌ను రద్దుచేశారు.

కాజీపేట - వరంగల్‌ల మధ్య. చింతపల్లి - వంగపోస్ స్టేషన్ల మధ్య టెలిఫోన్ తీగలు తెగగొట్టడంతో వార్తాసౌకర్యాలు నిలిచిపోయాయి.



భారత ప్రభుత్వపు
ఐదేండ్ల
ఫిక్సెడు డిపాజిట్లపై
5% పన్నులేని
సరళ వడ్డీ వలన
మీకు
లాభమేమిటి

మీ ఆదాయము ఈ విధంగా వున్నట్లయితే	పన్ను వేయదగిన వడ్డీ* రేటు
రూ. 15,000	5.38%
రూ. 30,000	7.12%
రూ. 40,000	8.54%

* %సంవత్సరానికి చక్రవడ్డీ

డిపాజిట్లపై సంపదపన్ను వుండదు. సింగిల్ అకౌంటులో 25,000 రూపాయల వరకు, జాయింటు అకౌంటులో 50,000 రూపాయల వరకు పోస్టాఫీసులలోను, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను జమచేయవచ్చును.

దగ్గరలోనున్న పోస్టాఫీసునుగాని,
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియానుగాని,
సంప్రదించండి
జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ
davp 69/134

అన్ని ముఖ్య కేంద్రములలో
జూలై 10 వ తేదీ మ్యాట్నీతో విడుదల
శ్రీ కృష్ణసాయి ఫిలింస్



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: నేమూరిపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర అచ్చు(ప్రింటర్స్), విజయవాడ-2